విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

VISALAANDHRA Phone 6376
ఉదయం
Regd No. H. 203

విశాలాంధ్ర

202465

సంపుటి 16, సంచిక 263] విజయవాడ 16—12—1966 శుక్రవారం [6 పేజీలు 10 పై.

Liberty SHIRTS & BUSH SHIRTS.
నా ఆకర్షణీయమైన దుస్తులకు!
కారణము
మాజేటి రామమోహన్‌రావు
క్లాత్ మర్చంట్సు.
మెయిన్ బజార్, విజయవాడ-1.

బీహారు రాష్ట్రంలో వామపక్ష ఐక్య సంఘటన అవతరణ

యస్.యస్.పి. కి 160, కమ్యూనిస్టుపార్టీకి 61, మార్క్సిస్టుపార్టీకి 16 సీట్లు కేటాయింపు

ఇంతవరకు 247 శాసనసభ సీట్లకు 37 లోక్‌సభ స్థానాలకు సర్దుబాట్లు

పాట్నా, డిసెంబరు 14

బీహారులో కాంగ్రెసును గద్దె దింపడానికి ఆరు వామపక్ష పార్టీలతో ఐక్య సంఘటన ఏర్పడింది. ఈ సంఘటనలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, ఎస్. ఎస్. పి. ఆర్. ఎస్. పి, ఝార్‌ఖండ్ పార్టీ, సోషలిస్టు యూనిటీ సెంటర్ ఉన్నాయి.

ఇంతవరకు 247 శాసన సభ స్థానాలకు, 37 లోక్‌సభ స్థానాలకు ఈ పార్టీల మధ్య సర్దుబాట్లు జరిగాయి. శాసనసభ: ఎస్. ఎస్ పి 160, భారత కమ్యూనిస్టు పార్టీ 61, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ 16, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ 4, ఐక్య సంఘటన బలపరిచే ఇండిపెండెంట్లు 6; లోక్‌సభ: ఎస్ ఎస్ పి 27, భారత కమ్యూనిస్టు పార్టీ 9, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ 1.

బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రదీప్‌సిన్హా యం.యల్.ఏ. ఈ అభ్యర్థుల జాబితాను నిన్న ఇక్కడ పత్రికల వారికి విడుదల చేశారు. ఇంతవరకు ఒప్పందం కుదరక మిగిలిపోయిన స్థానాలలో కూడా ఒప్పందం కుదుర్చుకొనుటకు ప్రయత్నాలు జరుపుతామనీ తెలియచేశారు.

ఈ జాబితాలో బీహార్ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ రేవతి కాంత్ సిన్హా కూడా వున్నారు. వీరు పాట్నా పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీచేస్తారు. ఆ స్థానం ప్రస్తుతం బీహార్ ముఖ్యమంత్రి కె. బి. సాహెది.

యస్.యస్.పి. నాయకుడు శ్రీ మధు లిమాయె బీహార్‌లోని మొంఘీర్ నియోజక వర్గంనుండి లోక్‌సభకు పోటీ చేస్తున్నట్లు ఐక్యసంఘటన విడుదల చేసిన జాబితాలో పేర్కొనబడింది. శ్రీ లిమాయె ఇప్పుడు ఆ స్థానానికే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

తన పరువుతీసిన లిమాయే రు. లక్ష ఇచ్చుకోవాలట

లిమాయేపై పరువునష్టం దావాకు పాటిల్ సంకల్పం

బొంబాయి, డిసెంబరు 15

నిజాన్ని బయటపెట్టి తన నగ్నస్వరూపాన్ని ప్రజానీకానికి బహిర్గతం చేస్తున్న శ్రీ మధులిమాయేపై కేంద్ర రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ క్రిమినల్ కేసునే గాక పరువునష్టందావాను కూడా వేయనున్నట్లు తెలియవస్తున్నది.

శ్రీ పాటిల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ లిమాయే పై ఒక లక్షరూపాయలకు పరువునష్టం దావా వేయనున్నానని చెప్పారు.

గత వారంలో శ్రీ లిమాయే తనపై చేసిన కొన్ని విమర్శలను పురస్కరించుకొని శ్రీ పాటిల్ నిన్న ఇక్కడ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో శ్రీ లిమాయేపై క్రిమినల్ కేసు పెట్టారు.

సంజీవరెడ్డి విగ్రహం ధ్వంసం చేశారనే ఆరోపణతో కేసు

శ్రీ కొల్లి నాగేశ్వరరావు మరి 10 మందిపై

విజయవాడ, డిసెంబరు 15

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు ఉద్యమంలో సంజీవరెడ్డి విగ్రహాన్ని ధ్వంసంచేశారని నెం 3 టు టౌను పోలీసు స్టేషన్‌వారు ఈరోజు విజయవాడ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో (1) కొల్లి నాగేశ్వరరావు (2) ఆర్. అప్పారావు (3) ఎ. బాలయ్య (4) హనుమంతరావు (5) వై. మల్లిఖార్జునరావు (6) జి. రాధాకృష్ణమూర్తి (7) విజయకుమార్ (8) ఎ. పానకాలు (9) వెంకటేశ్వరరావు (10) పవాలి సన్యాసిరావు (11) గుజ్జుల అప్పలనాయుడు అను 11 మందిపై 147, 148, 427 రెడ్‌విత్ 149 సెక్షన్లపై కేసు ఛార్జిషీట్ జేశారు.

మరికొంత మందికి జామీను

విజయవాడ పి. ఆర్. సి కేసులో ముద్దాయిలుగా ఉండి ఈ రోజు హాజరైన (1) వెల్లంకి మోహనరావు (2) వరహాలు అను ఇరువురికీ, సబ్ జైలులో రిమాండులో ఉన్న (1) తిరుమలశెట్టి నరసింహారావు, (2) గద్దె బాలయ్య, (3) పాతకోట సంజీవరెడ్డి, టి. నారాయణలకు ఈరోజు అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో కండిషనల్ బెయిలు గ్రాంటు చేయడమైనది.

ఈనెల 24వతేదీకి వాయిదా వేయబడినది



రైస్ మిల్లర్ల లాభందేటును పెంచటానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది — వార్త.

కాంగ్రెస్ దుష్పరిపాలనను అంతంచేయడం జాతి భవిష్యత్తుకు అవసరం

భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15

కాంగ్రెసును ఓడించటం, అధికారంలోనుండి తొలగించడం చావు బతుకుల సమస్యగా జాతిని ఎదుర్కొంటున్నది అప్రతిష్ఠపాలైన కాంగ్రెస్ స్థానే, అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకై ప్రజోద్యమాలను నిర్మించి, జాతీయ ప్రజాస్వామ్య ఐక్యసంఘటన నెలకొల్పే కర్తవ్యాన్ని ముమ్ముందుకు తీసికొని పోవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ తన ఎన్నికల ప్రణాళికలో భారతయావత్ ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది.

రానున్న సాధారణ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టుపార్టీ వారి మిత్రుల అభ్యర్థులను ప్రతిచోటా ఎన్నుకోవలసిందిగా ఈ ఎన్నికల ప్రణాళికలో భారత కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

32 పేజీలుగల ఎన్నికల ప్రణాళికను భారత కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ భూపేష్‌గుప్తా, డా. జి. అధికారి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో విడుదల చేశారు.

మతవాద, అభివృద్ధి నిరోధక శక్తులను నిశితంగా విమర్శిస్తూ ఈ ఎన్నికల ప్రణాళికలో ఈ విధంగా పేర్కొన్నారు

"ఈ శక్తుల నీచ కుతంత్రాల నుండి వినాశకర పథకాల నుండి దేశాన్ని రక్షించేందుకు, ఈ దుష్టశక్తులను మేము ఓడించవలసి వుంది."

తాత్కాలిక అంచనాల ప్రకారం భారత కమ్యూనిస్టు పార్టీ దేశమంతటా 680 నుండి 725 శాసనసభా స్థానాలకు, 115 నుండి 120 వరకు లోక్‌సభా స్థానాలకు అభ్యర్థులను పోటీపెడుతున్నారు.

ఉత్తర ప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో అధిక సంఖ్యాక అభ్యర్థులను కమ్యూనిస్టు పార్టీ పోటీ పెడుతున్నది.

రాజకీయ, ఆర్థిక, సమాజిక సాంస్కృతిక రంగాలలో కాంగ్రెసు పాలకులు ప్రజానీకానికి చేసిన ద్రోహాలను కమ్యూనిస్టు పార్టీ వేదిక నుండి, ఈ ఎన్నికల ప్రణాళిక ద్వారా, వేలెత్తి చూపామని శ్రీ భూపేష్‌గుప్తా పత్రికా విలేకరులతో మాటాడుతూ అన్నారు.

"అసహ్యకరమైన కాంగ్రెస్ పాలనను కూలద్రోసేందుకు, జాతీయ ప్రజాస్వామిక విప్లవాన్ని ముమ్ముందుకు తీసుకొనిపోయి పూర్తి చేసేందుకు గతంలో ఎన్నడూ లేనంతగా పాలిక పరిస్థితులు ఇప్పుడు పరిపక్వదశకు చేరుకున్నాయి.

వామపక్ష, ప్రజాస్వామిక శక్తులన్నీ సమైక్యతతో సంఘటితమవటం, జనావళిని జాగృతిపరిచేందుకు వీలుగా, ఉపయోగకరమైన ధైర్యసాహసాలుగల నాయకత్వాన్ని ఎన్నుకోవటం, ప్రస్తుత ఘడియల్లో ఎంతైనా అవసరం."

"గత సాధారణ ఎన్నికల అనంతరం ఈ అయిదు సంవత్సరాల కాంగ్రెస్ పాలన రికార్డులను చూస్తే, జాతీయ జీవితంలో అన్ని రంగాలలో వైఫల్యాలు తప్పితే మరేమి కన్పడవు" అని ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ
బి. ఎస్. సి. (ఆర్.ఆర్.)
పరీక్షా ఫలితాలు
(2, 5 పేజీలలో)

దక్షిణాఫ్రికాలో 9 మంది ఆఫ్రికన్లకు మరణశిక్ష విధింపు

కేప్‌టౌన్, డిసెంబరు 15

నాలుగేండ్ల క్రితం ఒక శ్వేతజాతి వర్తకుణ్ణి చంపారనే ఆరోపణపై దక్షిణాఫ్రికాలోని 9 మంది ఆఫ్రికన్లకు నిన్న ఇక్కడ మరణశిక్ష విధించారు.

వచ్చే ఏడే మానవుని చంద్రమండల యాత్ర?

సోవియట్ యూనియన్ సకలయత్నాలు చేస్తున్నట్లు రాయిటర్ విలేకరి కథనం

మాస్కో, డిసెంబరు 14

మానవుని చంద్రమండల యాత్రకు సోవియట్ శాస్త్రవేత్తలు శీఘ్రగతిని సత్వర సన్నాహాలు కొనసాగిస్తున్నారు బహుశా వచ్చే సంవత్సరం నవంబరులోనే మానవుని చంద్రమండల యాత్ర జరుగవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

మానవుని చంద్రమండల యాత్రను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రస్తుతం సోవియట్ శాస్త్రవేత్తలు రోదసీ పరిశోధనా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పబడుతున్నది.

సాధ్యమైతే 1967 నవంబరు 7 వ తేదీ నాటికి మానవుని చంద్ర మండలానికి పంపడానికి వీలుగా, చంద్రమండల యాత్రా కార్యక్రమానికి గరిష్ఠ ప్రమాణంలో వనరులన్నింటినీ కేంద్రీకరించవలసినదిగా సోవియట్ ప్రభుత్వం రోదసీ శాస్త్రవేత్తలను ఆదేశించిందని అభిజ్ఞవర్గాలవారు చెప్పినట్లు రాయటర్ విలేకరి కథనం.

కావలినుండి ప్రదేశ్ విద్యార్థి మహాసభకు అగ్గప ప్రతినిధులు

గుంటూరు, డిసెంబరు 15

గుంటూరులో జరిగే ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ మహాసభలకు కావలి జవహర్ భారతి కళాశాల నుండి 8 గురు ప్రతినిధులు హాజరుకాబోతున్నారు.

జీవనవ్యయసూచిపై నిపుణుల సిఫార్సుకు ప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 15

హైదరాబాద్ కేంద్రానికి 1960 సంవత్సరానికి సరాసరి సాధారణ జీవన వ్యయసూచి 214 పాయింట్లకు గాక 220 పాయింట్లకు పరిగణించాలనే నిపుణుల కమిటీ సిఫార్సును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఆదే విధంగా వరంగల్, నిజామాబాద్, విశాఖపట్నం, ఏలూరు పట్టణాల విషయంలో కూడా నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించింది.

ధరల విషయంలోనూ, సూపర్‌విజన్, క్రాస్ చెకింగ్, తదితర విషయాలలోనూ ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలకు కట్టుబడి వుండాలనీ, ప్రభుత్వ ఆదేశాలనీ, పూర్తిగా అమలు పరచబడినట్లు డైరెక్టరు సంతృప్తి కలిగేవిధంగా చూడాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులను మంత్రిత మెరుగుపర్చాలని ప్రభుత్వం అంగీకరిస్తూ ఈ సిఫార్సులు అమలు పరచవలసిందిగా ఆర్థిక, గణాంకశాఖ బ్యూరో డైరెక్టర్‌ను ఆదేశించింది.

వరంగల్‌లో ముగ్గురు మిల్లర్ల అరెస్టు

అధిక ధరలకు బ్లాకులో ధాన్యాన్ని అమ్ముతున్నందుకు

హైదరాబాద్, డిసెంబరు 14

నేడు వరంగల్‌లో ముగ్గురు మిల్లు యజమానుల్ని ప్రత్యేక పోలీసు శాఖవారు మాటు వేసి పట్టుకున్నారు. మంచి బియ్యం ఖరీదు క్వింటాల్ రు. 77.02 మాత్రమే ఉండగా ఈ యజమానులు క్వింటాల్ 90 రూపాయలకు అమ్ముతున్నారు.

ప్రత్యేక పోలీసుశాఖ డి. యస్. పి. శ్రీ రాఘవరెడ్డితో కలిసి శ్రీ యం.యల్.యస్. రెడ్డి, డి. యస్. పి. దాడి జరిపి ఈ ముగ్గురి యజమానుల్ని పట్టుకున్నారు.

ఈ మిల్లు యజమానులు బ్లాక్ మార్కెటులో అమ్మటానికై ఎక్కువ ధాన్యాన్ని నిల్వచేసినట్లు తెలుస్తున్నది. చక్కెర, జొన్నలు, బియ్యము బ్లాకులో అమ్ముతుండగా మరి నలుగురు టోకు వర్తకుల్ని కూడా అరెస్టుచేశారు. ఈ దాడి సందర్భంలో మొత్తం 250 క్వింటాళ్ళ ధాన్యాన్ని పట్టుకున్నారు.

ముగ్గురు సైగాన్ ముఠా శిక్షకులు హతం

సైగాన్, డిసెంబరు 15

సైగాన్‌కు నైరుతిగా 150మైళ్ళ దూరంలో మెకాంగ్‌డెల్టాలోగల క్వాంగ్‌లాంగ్ పట్టణంలో వియత్‌కాంగ్ గెరిల్లాలు మందుపాతరలు పేల్చి సైగాన్ ముఠా ప్రభుత్వానికి చెందిన ముగ్గురు శిక్షకులను హతమార్చారు. ఈ శిక్షకులు సభ పెట్టిన హాలు ప్రాంతంలోనే ఈ మందుపాతర పేలిందని, దానితో హాలు మూడు వంతులు ధ్వంసమైపోయిందని దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి చెప్పారు.



2 వ వారం
యస్.సి. నాగిరెడ్డి సమర్పించు
శ్రీనిలయం పిక్చర్స్ వారి
శ్రీమతి
దర్శకత్వం... విజయారెడ్డి. సంగీతం... శ్రీనిత్యానంద్.

నేడే చూడండి!
మ్యాట్నీతో ప్రారంభం
విజయవాడ. శ్రీసరస్వతి
విశాఖపట్నం. చిత్రాలయ
గుంటూరు. నాజ్ లిటిల్‌బిగ్
తొలిసారిగా... ఆఖరిసారిగా
దేవానంద్.. సైరాబాను
కలిసినటించినచిత్రం!
మరియ శశికళ.. ప్రేమ్‌నాథ్
సంగీతం
శంకర్ జైకిషన్
దర్శకత్వం
శంకర్ ముఖర్జీ
అలంకార్ చిత్రావారి
ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం......
వెరైటి రిలీజ్
ప్యార్ మొహబ్బత్

విశాలాంధ్ర

బియ్యంమిల్లుయజమానులతో ఆంధ్రప్రభుత్వ ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బియ్యం మిల్లు యజమానులతో సంప్రదింపుల అనంతరం బియ్యం ధరను క్వింటాల్ 1 కి రూపాయి హెచ్చింపుకు అనుమతించింది. ఈ ఒప్పందం ప్రకారం నవంబరు 25 తేదీనుంచి మిల్లు యజమానులు సప్లయిచేసిన బియ్యానికి కూడ ధర హెచ్చింపు వర్తించుతుంది.

రాష్ట్రేతర ప్రాంతాలకు సరఫరాఅయ్యే బియ్యానికి ఈ ధర హెచ్చింపును లోగడనే ప్రభుత్వం అంగీకరించింది. కాని బియ్యం మిల్లు యజమానులు అంతటితో సంతృప్తి చెందలేదు. రాష్ట్రంలో ప్రజలకు అందించే బియ్యానికి సైతం ధర పెంచితేగాని తమకు గిట్టుబాటుకాదనివాదించుతూ, ఈనెల 5వ తేదీనుంచి ధాన్యంకొనుగోలును ఆపుచేసి ప్రభుత్వాన్ని బెదిరించారు. కీలెరిగి వాతవేసినచందంగా కొత్తపంటలు రైతుల చేతికందుతున్న మాసూళ్ళ తరుణంలోవేసిన మిల్లర్ల ఎత్తుగడ ఫలించింది

మాసూళ్ళతరుణంలోరైతాంగం నుంచి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వానికి ఇంతవరకు ఎలాంటి యంత్రాంగం లేదు. ముఠా ప్రయోజనాల రక్షణార్థం అంతరంగిక కుమ్ములాటల్లో నిమగ్నులైన కాంగ్రెసు మంత్రివర్యులకు ఈవిషయమై ఆలోచించేందుకే తీరిక చిక్కలేదు. మిల్లు యజమానుల సమ్మె బెదరింపులతోగాని శ్రీవారికి మైకం వదలలేదు. తీరా మాసూళ్లు వచ్చాక రైతులనుండి ధాన్యం కొనుగోలుచేసే ప్రభుత్వ యంత్రాన్ని ఎలాగూ ఆకస్మికంగా ఏర్పరచలేరు కాబట్టి, మిల్లుయజమానులకు మంత్రివర్యులుదాసోహమన్నారు.

కాంగ్రెసు మంత్రివర్గానికి బియ్యం వాడకందారులైన అశేష జనసామాన్యం ప్రయోజనాలఎడల ఈషణ్మాత్రం శ్రద్ధలేదని ప్రస్తుత ఒప్పందం దుజువు చేస్తున్నది మిల్లు యజమానులు తదితరపెట్టుబడిదారీ వర్గాల ఒత్తిడిని ఎదిరించగల ధైర్యంగాని, ఆహార సరఫరా బాధ్యతలను స్వీకరించగల సామర్థ్యంగాని ప్రభుత్వానికి లేదని తేటతెల్లమవుతుంది,

మంత్రివర్గం ఆమోదించిన ప్రస్తుత ఏర్పాట్లవల్ల బియ్యంధర క్వింటాల్‌కు రూపాయి పెరగడంతోపాటు, బియ్యంపేరుతోఅమ్మే సరుకులో నూకలుపాలు 5 శాతం పెంచడానికి మిల్లుయజమానులకు ప్రభుత్వం అవకాశ మిచ్చింది. ఈ సంవత్సరం మాసూళ్ళ తరుణంలో వర్షాలవల్ల ధాన్యం తడిసినందున నూకలుహెచ్చుగాఉంటాయనేమిల్లు యజమానుల వాదనను ప్రభుత్వం అంగీకరించింది ఉప్పుడుబియ్యంలో 20 శాతం, ముడిబియ్యంలో 25 శాతం నూకలు ఉండవచ్చునని ప్రభుత్వం అనుమతించింది.

చౌక డిపోలలో లోగడ అమ్ముతున్న బియ్యంలోనే వడ్లగింజలు, మట్టి బెడ్డలు, రాళ్లు, నూకలు విరివిగా వుంటున్నాయి. బ్లాకు మార్కెట్టులో విపరీత ధరలు చెల్లించలేని సామాన్య ప్రజలు వేరేగతిలేకనే ఈడిపోలలోబియ్యం కొనవలసి వస్తున్నది. చౌక డిపోలకు మిల్లుయజమానులు అందించుతున్న సరుకు ఎలావుందో ప్రభుత్వాధికారులు ఎన్నడూ పరిశీలించడంలేదు. ప్రభుత్వ అసమర్థతకు, వ్యాపారుల లాభాపేక్షకు [illegible] బలికావడం జరుగుతోంది, ప్రస్తుత ఒప్పందం అమల్లోకి వచ్చాక ప్రజలకు అందించే బియ్యం మరింత అధ్వాన్నంగా వుంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు

మిల్లుయజమానులతో రాజీపడటానికి ప్రభుత్వ అసమర్థతోపాటు రాబోవు ఎన్నికలలో పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలనుండి విరాళాలను వసూలు చేసుకోవాలనే కాంగ్రెసుపార్టీ తాపత్రయం కూడా మిళితమైఉంది ఏమంటే గతంలో తాము ప్రజలకు చేసిన సేవపై ఆధారపడి కాంగ్రెసు మంత్రులు ఎన్నికల రంగంలో దిగడంలేదు. గుత్తవ్యాపారులు, ధనికవర్గాల ఆర్థిక స్తోమతుపై ఆధారపడుతున్నందునే ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలనే విధానానికి తిలోదకాలిచ్చారు. రైతుల నుండి ధాన్యం కొనడం మొదలు, బియ్యాన్ని వాడకందార్లకు అందించేవరకు అన్ని దశల్లోనూ వ్యాపారస్తులకే బాధ్యతను అప్పగించారు.

ధాన్యం ధరను క్వింటాల్ 1కి రు 2-50కి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు కూడ ఆచరణలో రైతాంగానికి ప్రయోజనకారి గాకపోవచ్చు. ఏమంటే రైతుల నుండి ధాన్యం కొనే యంత్రాంగం ప్రభుత్వానికి లేదు. శిస్తులు, కుటుంబ ఖర్చుల నిమిత్తం సామాన్య రైతులందరూ పంటలు చేతికందగానే ధాన్యం అమ్మక తప్పదు. నిర్ణీత ధరలకంటే తక్కువకే దళారులు ధాన్యం కొనివేస్తారు. అందుచేత కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించే తప్పుడు విధానంవల్ల ఒకవైపున బియ్యం వాడకం దార్లకు, రెండో వైపున ఉత్పత్తి దారులైన రైతాంగానికి కూడ నష్టం కలుగుతుంది

మిల్లర్లతో, రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ఫలితంగా భూస్వాములకు, ధనిక వర్గాలకు లాభం చేకూర్చే కాంగ్రెసు ప్రభుత్వ వర్గ స్వభావం మరొకసారి రుజువైంది.

ఆంధ్రయూనివర్సిటీ బి. ఎస్. సి. [ఆర్. ఆర్.]

పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 13

ఆంధ్రయూనివర్సిటీ 1966 సెప్టెంబరులో జరిపిన బి ఎస్ సి. రివైజ్డు రెగ్యులేషన్స్ మొదటి, రెండు, మూడు సంవత్సరాల పరీక్ష ఫలితాలు దిగువ ఇవ్వబడినవి.

బి. యస్. సి. డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 14

(రివైజ్డ్ రెగ్యులేషన్స్)

మొత్తం పరీక్షలో కృతార్థులు : 2101 251 3225 335 4228 5224 6500 05 7348 349 50.

పార్టు I

2127 91 268 301 18 51 52 56 420 525 29 89 600 04 07 96 707 13 16 17 19 857 58 59 64 72 73 89 909 22 26 27 43 63,

3141 42 47 49 54 63 74 85 86 92 204 08 12 27 45 51 64 72 83 89 91 332 34 49 589 97-ఎ 98 616 771 80 90 804 09 13 25 29 37 959 62 92 94

4228 45 62 69 70 72 78 347 50 400 02 13 31 90 503 12 23 47 57 83 94 95 686 742 809 62

5078 80 210 16 46 71 344 438 48 55 58 68 550 620 779 88 92 94 97 851 60 82 84 900 21 44 49 51 62 71 81 95 96

6001 83 99 145 46 51 85 220 22 26 39 84 97 508 21 42 72 655 75 727 96 804 52 59 66 67 69 907 32 37 38

7000 05 21 36 51 58 66 74 75 80 82 84 282 84 315 22 53 466.

పార్టు II

2029 528 683

*3232 456 79 723 26 33

4011 252 408 70 89 93 529 21 27 36 46

5008 187 527 653 818 77 79

6080 89 103 203 34 501 46 54 883

7035 302 40 42

పార్టు 1 ఇంగ్లీషు

2001 17 18 21 26 29 30 32 33 35 37 81 82 84 85 86 87 88 90 94 95 96 100 03 04 06 10 11 14 15 16 17 28 34 40 43 47 48 49 51 68 76 76-ఎ 77 78 81 84 86 206 07 08 14 18 56 66 70 76 86 87 308 12 15 27 28 34 42 94 95 97 400 04 05 09 11 12 14 15 17 18 19 21 27 28 30 31 34 40 42 43 521 24 27 32 39 43 44 46 63 70 71 73 74 78 79 82 83 88 91 92 93 94 96 97 98 601 05 06 08 19 20 22 25 36 39 41 44 46 49 55 61 62 72 73 74 75 76 81 82 85 88 89 90 92 95 703 08 10 11 12 14 49 54 65 67 71 865 68 69 73-ఎ 74 78 81 90 91 92 94 99 901 18 20 24 30 32 33 40 45 51 52 53 54 57 58 60 61 65 95 98 99

3001 03 05 06 12 13 15 17 18 20 25 26 27 32 34 40 47 49 52 57 152 57 61 62 64 65 67 69 84 88 95 96 202 06 07 11 14 18 29 37 47 48 49 54 నుండి 61 63 66 69 71 77 నుండి 80 82 84 85 86 88 90 93 304 56 58 93 94 403 06 13 నుండి 16 53 55 56 57 61 63 64 65 68 70 77 82 84 511 12 14 23 27 28 76 85 89 92 603 09 13 23 723 24 26 28 39 41 42 44 45 46 47 48 49 53 54 56 62 63 65 66 70 74 75 76 81 84 85 86 92 807 08 16 17 18 22 28 30 31 33 35 36 38 67 69 70 954 57 60 67 72 73 74 75 80 91 95 98

4061 67 68 70 72 73 74 75 78 80 81 83 92 96 98 100 03 04 205 07 09 15 16 20 21 24 29 32 40 51 57 63 64 74 75 76 80 85 91 99 300 08 22 43 49 53 55 56 64 67 89 93 94 97 401 07 09 10 14 16 22 23 24 88 91 92 93 95 501 02 05 16 19 22 29 30 32 33 36 41 44 46 48 50 59 63 77 85 88 90 91 602 06 08 12 14 34 37 44 45 47 48 56 57 60 62 67 68 69 80 81 85 731 34 35 38 43 53 57 59 నుండి 62 85 86 96 800 03 05 36 40 47 48 49 59 61 65 67 77 79 81 86 90 92 96 969 72 79 81 85 86 93

5003 05 11 15 19 29 34 45 57 60 63 64 66 72 73 76 77 101 14 24 31 91 93 96 97 98 99 212 13 18 22 23 27 28 29 30 35 43 52 72 73 75 76 80 338 39 55 59 60 61 62 64 65 79 82 83 85 86 87 88 89 90 91 92 93 437 42 43 45 46 47 50 52 54 56 57 64 69 71 89 90 96 97 98 501 29 30 36 42 47 48 49 51 58 59 60 622 23 25 27 29 30 35 37 43 47 51 54 55 58 59 61 63 65 67 69 72 73 74 76 789 801 03 06 09 10 11 15 20 23 30 32 36 38 47 50 53 54 64 66 69 70 71 75 86 90 93 98 902 04 07 10 27 32 38 40 41 43 46 47 53 54 56 58 60 61 63 64 76 78 83 84 85 87 88 91

6000 02 09 26 27 32 35 36 38 39 81 82 87 88 93 96 100 01 02 21 22 23 27 28 29 32 36 38 39 40 44 49 64 74 76 83 203 08 14 17 24 25 32 33 38 41 45 54 55 59 63 70 74 75 78 79 80 81 83 88 90 91 92 94 99 319 35 36 57 58 59 61 62 64 66 431 87 89 91 94 95 98 504 09 13 20 22 26 30 46 55 60 70 71 73 76 82 83 89 97 604 06 19 21 33 35 56 61 62 63 68 69 76 77 78 82 83 85 705 28 33 95 803 05 07 09 10 15 25 35 38 42 44 51 64 65 73 75 935 39 40 42.

7001 12 30 44 46 70 76 79 81 83 85 90 93 104 39 47 50 57 60 63 71 73 85 87 91 94 245 67 77 78 81 86 91 93 95 301 02 03 09 20 21 24 28 29 31 35 36 39 41 42 46 55 57 61 64 411 42 61 63 65 67 71 73.

పార్టు - I సెకండ్ లాంగ్వేజ్

2015 102 29 255 73 75 77 81 82 83 96 99 302 04 21 36 40 43 45 59 57 59 410 29 523 30 53 54 58 62 81 618 26 28 40 50 71 86 87 98 700 04 05 09 15 59 870 76 84 900 08 17 31 35 36 41 59 64

3042 140 43 53 58 59 60 68 97 200 03 16 26 41 44 81 92-ఎ 333 39 50 53 54 55 59 88 410 86 98 506 08 17 19 20 24 74 93 601 08 11 14 17 21 731 32 73 78 98 99 802 05 10 12 20 71 961 64 76 82 93

4001 03 04 05 58 69 71 82 217 18 31 37 39 43 46 46-ఎ 47 49 58 60 60-ఎ 61 61-ఎ 65 66 71 81 82 86 87 94 303 04 05 44 52 420 28 34 87 99 506 11 13 33 56 60 69 70 86 87 92 96 99 601 04 05 07 738 51 69 83 84 87 807 08 10 64 93 971 74 82

5010 24 27 30 31 32 41 43 58 98 103 10 19 22 90 209 11 20 21 34 42 47 50 78 348 51 52 54 63 78 81 441 44 62 73 92 533 795 99 834 55 58 68 73 81 93 96 97 908 09 23 33 34 52 98

6003 04 28 79 105 07 31 43 79 84 207 15 16 28 43 49 50 51 56 63 76 93 95 300 23 24 25 44 51 55 56 60 63 67 479 86 501 02 03 15 24 27 37 41 51 67 86 614 నుండి 18 20 23 58 66 73 87 88 720 34 97 813 16 17 19 24 45 48 49 54 56 58 60 63 68 72 910 11 25 27 28

7003 04 06 07 08 19 22 24 26 29 45 63 64 65 78 92 95 99 135 52 62 74 75 82 84 95 266 71 90 97 308 12 13 17 27 37 40 43 45 51 54 60 65 69 70 72 79 81 86 402 03 47 74.

పార్టు II

మాథమెటిక్స్ (కోర్సు I) : 2085 86 89 90 91 95 98 105 07 10 12 13 18 22 24 69 74 81 82 92 95 250 57 59 68 69 77 89 324 26 27 29 32 36 38 93 96 400 05 06 07 13 21 25 26 28 519 24 27 30 32 37 40 42 46 47 54 73 76 77 87 89 97 99 608 12 13 16 17 704 53 55 861 65 71 76 81 98 997

3028 141 46 49 51 53 54 57 61 68 74 77 84 85 87 88 90 94 98 200 02 04 05 09 10 13 15 18 21 332 84 87 90 98 458 66 75 78 83 90 94 98 501 29 75 77 83 88 93 95 600 03 724 28 29 30 31 34 36 47 48 49 55 59 60 62 69 72 73 78 79 80 83 956

4048 50 51 52 55 59 205 08 12 18 20 23 27 28 34 36 44 46 46-ఎ 47 48 50 53 387 97 99 415 45 95 96 501 02 05 06 08 10 13 14 18 24 28 29 30 35 40 41 43 44 45 50 52 53 54 55 62 639 42 43 44 46 59 63 64 729 31 33 38 40 51 58 60 70 72 73 76 80 81 838 40 44 50 57 58 59 62 66 69 970 74 75 76 78 79 80 87 88 92 93 97

5002 04 11 22 25 26 28 32 33 103 09 10 12 86 89 91 95 98 99 201 02 03 04 05 06 07 13 19 20 77 323 25 27 30 34 36 37 41 42 45 47 438 42 46 48 50 85 87 525 26 30 37 43 54 625 31 32 33 34 37 39 41 45 50 52 53 55 779 88 90 94 98 802 03 04 05 11 12 16 17 21 25 26 29 30 31 37 42 45 47 49 52 55 58 59 62 68 69 74 76 80 83 85 86 87 90 92 95 97 98 901 03 06.

6020 21 25 27 79 82 90 93 98 100 04 58 75 76 79 205 07 08 11 15 21 28 29 33 32 35 36 49 51 58 64 65 336 37 42 47 50 479 89 92 నుండి 94 97 504 06 07 14 16 17 18 21 23 25 27 34 39 43 53 55 57 58 59 60 63 66 704 12 21 22 99 800 02 05 08 16 18 20 22 27 28 32 39 46 48 908 13 15 27-ఎ 48

7006 10 12 13 18 32 52 55 56 134 48 50 57 59 64 66 277 80 93 312 21 25 29 84 85 442 44.

మాథమెటిక్స్ (కోర్సు II): 2014 85 100 68 249 857

3143 729

4043 52 55 62 205 08 09 15 19 23 365 86 92 404 45 88 92 505 10 636

5323 530 622 781 85 90.

6023 83 86 320 479 93 98 704 805 06 07 09 10 12 14

7266 67.

ఫిజిక్సులో: 2015 108 258 64 65 83 85 86 338 40 94 95 97 412 20 22 523 32 47 51 56 69 81 90 612 20 863 73 79 80 87 91 94 96

3002 04 21 145 88 91 93 217 462 92 500 730 35 46 62 70 862 63

4031 211 13 19 21 24 53 409 20 71 83 96 522 25 33 34 37 39 40 41 44 45 51 54 59 634 35 62 65 726 50 56 65 67 72 847 62 63 65 69 935 91

5006 09 10 14 19 34 37 100 04 09 208 15 328 40 437 38 43 548 782 92 99 803 07 09 14 17 26 27 29 31 41 44 45 46 48 53 60 66 71 72 80 87 90 910 11 30 171 209 30 60 నుండి 63 336 482 90 502 18 31 33 35 36 37 62 706 08 11 804 08 10 11 921

7000 06 11 25 27 31 36 51 55 150 53 55 57 60 64 69 77 267 68 69 75 89 92 303 04 07 12 26 29 31

కెమిస్ట్రీ

2104 07 09 11 13 17 18 19 23 24 28 29 30 31 33 35 37 39 40 41 42 44 45 46 48 49 50 51 80 91 92 204 19 52 55 56 58 59 64 67 68 69 70 73 74 77 78 82 88 89 90 94 96 99 301 02 06 07 09 11 13 14 18 24 25 26 27 30 31 34 35 37 39 40 41 42 44 46 47 48 55 57 58 61 62 63 92 416 21 22 24 37 39 42 531 34 33 37 38 39 40 41 46 48 52 54 55 58 59 60 62 64 67 69 75 77 81 82 86 87 89 93 94 95 602 08 09 10 15 16 17 18 20 21 28 30 32 34 35 37 38 39 40 42 44 45 46 47 48 49 50 51 54 55 56 59 నుండి 74 77 79 80 85 87 89 91 92 93 95 97 98 701 02 03 18 66 863 65 73 76 79 80 81 82 84 86 88 90 97 901 02 03 05 06 16 17 18 19 21 23 24 27 28 31 32 34 36 37 39 41 44 46 47 48 50 52 57 62 64 96

3000 12 14 16 19 25 27 42 44 48 52 54 55 153 57 62 67 75 90 95 98 202 04 06 12 14 16 18 20 34 36 38 39 41 49 50 52 53 63 68 70 71 76 303 05 32 36 37 39 40 44 45 46 47 48 50 62 415 58 60 63 65 67 68 72 73 77 78 80 84 85 87 89 93 96 500 01 05 07 15 23 28 77 78 79 87 90 95 602 07 12 20 736 55 61 69 73 85 86 87 91 94 96 97 99 800 01 03 04 13 16 18 21 24 27 28 29 31 32 33 34 37 38 60 63 64 71 956 61 65 68 76 80 81 84 86 87 88 89 90 92 94 95 97.

4003 65 74 100 227 29 34 41 60 63 65 72 78 80 83 88 304 05 07 16 19 21 38 39 42 47 52 54 55 57 59 61 417 19 517 18 25 26 34 48 నుండి 51 55 58 59 61 62 63 66 68 76 78 80 81 82 84 89 90 97 655 61 67 77 83 730 31 38 39 40 47 43 49 56 65 67 69 73 76 81 85 86 91 99 800 01 02 05 07 09 53 85 96 983 89 90 93 95

5002 04 10 19 20 22 23 25 27 29 30 32 33 41 43 44 45 47 48 50 నుండి 53 55 57 62 నుండి 66 77 79 97 102 10 16 26 89 201 02 03 07 08 12 18 20 25 27 28 29 32 34 36 39 45 47 48 50 79 332 33 35 49 50 53 55 57 58 60 61 63 64 66 84 88 90 93 440 42 46 47 48 51 52 57 59 65 95 503 41 42 44 54 59 640 75 792 91 802 09 20 22 27 32 56 57 59 60 61 62 63 66 68 75 83 902 10 11 19 20 24 26 28 29 30 32 33 42 46-ఎ 48 52 55 56 59 64 నుండి 68 70 72 73 74 76 80 82 86 90 92 98

6002 05 27 40 90 91 92 94 95 98 100 04 07 10 12 13 14 15 17 25 32 33 35 37 39 42 45 47 50 52 67 71 73 78 82 209 13 14 15 25 29 33 35 38 45 52 53 55 57 58 59 60 65 67 70 71 74 75 77 79 84 86 95 97 331 34 42 48 53 65 68 502 04 10 12 19 21 23 28 32 33 36 38 39 41 43 44 45 47 48 49 50 52 55 57 నుండి 61 64 65 67 71 73 నుండి 77 79 నుండి 82 84 86 88 91 93 94 95 96 600 నుండి 04 08 10 11 12 15 16 17 20 23 24 31 32 56 59 60 61 63 67 68 71 74 77 80 81 83 716 17 24 28 819 నుండి 24 28 నుండి 31 35 38 నుండి 41 43 47 43 49 53 55 58 60 63 66 67 68 69 70 71 74 75 926

7009 10 11 12 13 15 16 23 33 38 42 43 44 48 49 54 61 94 101 05 68 69 70 77 78 233 75 76 79 82 84 87 88 90 92 93 95 96 300 01 03 09 10 18 22-ఎ 26 28 41 52 53 56 58 59 60 61 71 73 74 75 77 80 81 401 04 06 08 09 10 10-ఎ 12 46 50 62 63 64 69 70 71 75.

బోటనీ : 2150 93 216 17 314 52 53 57 434 42 624 38 54 61 74 80 89 90 97 950 62

3047 51 234 41 45 48 50 87 88 352 53 58 526 606 792 821 962 67

4087 259 96 333 45 425 30 31 32 33 34 36 37 572 79 81 82 89 92 601 05 67 69 71 73 76 77 83 85 785 807 76 79 87 91 92 95

5041 52 59 61 64 65 67 120 225 26 27 35 46 47 49 354 55 56 61 83 93 454 68 667 67-ఎ 940 42 46-ఎ 54 75 77 79 80 85 86 87 88 93 95 96 98.

6005 06 08 107 10 14 17 33 274 85 94 99 574 79 82 84 85 87 96 600 01 02 04 08 07 54 57 60 69 71 82 84 727 28 863 71 932 35 36 39 41

7058 61 65 74 76 77 79 83 87 89 90 91 96 98 186 89 353 58 63 71 73 74 75 77 404 51 67 74.

జూఆలజీ : 2126 299 317 42 43 621 27 29 44 45 49 769 909 11 36 44 52 57

3229 37 40 63 66 75 78 333 34 38 58 59 60 502 21 790 93 806 09 16 962 67 77 88 97

4238 320 429 32 36 573 77 86 793 96

5053 77 113 21 453 62 671 947 52 61 64 79 90

6113 35 38 351 654 63 65 72 78 80 852 56 937

7058 412

జియాలజీ

2891 92 95 96 5886 900 08 29 7332 36.

అగ్రికల్చర్

4216 98 300 07 08.

ఈ నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడును : 2253 433 3053 3212 4056 788 888 5083 99 233 37 331 646 808 6237 686 725 7272 333

ఈ నెంబర్ల ఫలితాలు నిలుపుదల చేయబడినవి; 2125 354 756 862 913 3178 4405 4611 5532 5621 6730 7347

బి. యస్. సి. డిగ్రీ పరీక్ష

(రెండవ సంవత్సరం

మొత్తం పరీక్షలో కృతార్థులు: 3396 4443 5636 97 6636 771.

పార్టు I మొత్తం: 2051 72 238 42 479 82 93 511 775 810 23 24 27 30 31 42.

3059 77 89 93 97 395 407 13 19 705 19

4106 32 81 89 95 317 413 683 87 900 44

5155 374 433 674 721 53

6023 51 167 85 438 768 89 73 907 59

7199 221 56.

పార్ట్ I ఇంగ్లీషులో

2003 24 27 28 30 31 36 41 44 48 49 54 56 57 59 62 63 64 65 66 67 68 69 71 73 76 77 78 155 77 78 86 91 92 98 99 204 05 24 25 26 27 28 31 33 34 35 37 39 40 41 45 46 48 364 6 70 90 91 93 404 09 13 14 16 18 19 21 22 28 30 34 39 47 53 55 57 59 61 62 65 66 67 68 69 70 73 74 76 77 78 80 85 89 90 91 94 98 500 02 06 08 13 14 15 17 21 23 25 29 27 52 55 60 61 63 65 66 67 71 73 74 76 78 79 80 82 83 84 85 86 91 92 93 95 97 800 01 03 04 06 07 09 11 12 13 18 19 21 26 29 35 37 41 43 44 50 52 52 53 54 56 66 70 71 72 73 75 99

3009 14 16 17 19 20 23 24 27 28 29 32 34 37 46 52 57 58 60 65 71 74 78 81 82 83 85 86 88 98 99 101 02 06 07 08 11 13 14 16 17 18 19 20 21 23 25 26 29 30 31 34 37 295 97 98 312 18 21 22 26 27 29 30 31 64 87 89 92 93 94 99 402 05 06 08 10 14 15 16 23 26 27 39 34 40 41 42 43 45 47 48 50 536 38 43 75 77 82 83 84 85 90 92 93 603 26 27 29 32 34 36 40 41 43 45 46 48 49 51 52 53 54 55 56 57 60 62 63 65 66 71 75 76 77 80 85 89 91 92 93 94 నుండి 97 99 704 13 20 839 41 59 64 65 83 87 88 94 98 99 900 05 08 09 10 14 15 16 17 18 19 21 22 23 24 25 27 29 30 34 40 47 50 51 52

4005 06 07 08 11 12 13 14 16 17 43 46 50 54 55 59 64 65 67 70 71 72 73 74 75 78 81 82 89 91 92 98 95 99 103 04 05 08 11 12 13 17 18 21 22 23 24 28 34 నుండి 37 39 42 43 47 నుండి 51 53 58 62 నుండి 72 75 నుండి 80 82 83 87 91 92 93 94 96 97 98 201 02 03 316 18 19 24 26 31 32 35 36 70 89 402 04 09 10 18 23 25 30 49 55 56 63 64 67 68 69 73 74 78 82 83 84 643 61 85 88 89 93 95 96 97 98 99 702 08 07 08 12 16 17 19 813 38 41 48 50 51 59 61 70 72 77 81 85 89 906 07 10 11 13 14 15 16 17 25 26 27 29 33 36 37 38 41 42 43 45 46 48 51 52 53 54 56 57 59 60 61 67

5083 85 86 90 97 98 100 02 04 09 13 14 17 20 23 24 25 26 27 30 32 35 37 140 41 42 44 50 51 52 54 56 58 59 60 62 63 64 65 68 69 71 73 79 84 256 57 72 88 91 92 93 94 99 304 13 14 18 21 67 71 78 82 88 89 95 97 98 403 05 06 07 09 12 15 16 17 19 20 21 23 25 27 29 31 34 35 36 76 77 78 81 85 86 88 90 94 504 09 10 11 12 13 16 17 18 20 22 23 62 620 24 26 32 35 37 39 40 42 44 47 55 60 63 64 65 67 69 72 74 75 78 80 88 85 91 92 93 95 702 03 04 05 07 08 09 12 13 16 18 19 20 23 27 29 33 34 36 37 40 44 48 51 54 55 56 57 58 59 63 64 65 66 68 69 771 72 74 77 78

6014 15 25 27 30 40 45 48 50 53 55 57 62 64 67 68 69 70 71 72 73 74 165 73 76 82 83 85 93 96 97 98 201 333 48 54 64 71 96 411 21 25 34 38 46 48 49 56 58 67 647 48 49 51 52 53 706 08 09 24 34 38 39 55 58 61 77 81 82 85 86 87 89 91 92 93 877 81 84 88 915 16 17 32 33 42 43 47 49 51 54 56 57 61 63 64 66 69 73 75 77 80 84 85 88 92 94

7111 37 39 45 47 52 53 54 58 66 71 75 78 79 96 205 12 13 16 17 22 32 35 36 38 39 41 42 47 51 52 53 54 55 57 62 385 86 89 91 నుండి 96 98 99 400 20 42 45 46 53 55 58 60

పార్టు - I సెకండ్ లాంగ్వేజ్

2014 37 49 62 70 74 154 57 67 74 82 86 203 10 12 20 34 425 38 40 41 52 63 83 85 86 88 90 94 504 08 12 14 15 726 50 67 71 78 809 46 47 55 976 94

3004 07 32 43 58 60 85 92 96 100 30 31 33 305 26 65 82 84 86 89 96 400 01 08 09 10 14 17 18 20 24 27 33 38 41 45 533 74 89 602 08 17 18 27 70 72 74 700 08 17 863 95 99 900 12 29 35 38 39 45

4006 43 58 69 85 86 92 96 118 33 17 27 28 29 35 93 401 03 21 38 39 51 57 69 72 74 75 77 86 810 35 41 48 55 62 67 86 88 89 94 700 08 14 20 28 38 845 47 49 53 54 57 58 71 75 93 97 906 20 24 29 30 32 38 52 53.

5107 12 15 27 44 50 67 73 81 252 77 80 85 94 303 05 11 21 67 93 410 30 35 92 98 500 08 12 58 620 35 57 58 59 60 71 81 701 07 16 29 32 40 46 68 75

6014 43 63 65 67 72 165 71 73 75 77 83 86 93 97 335 43 58 59 67 84 408 09 16 19 27 33 34 36 44 47 49 51 53 60 637 703 10 18 20 24 35 41 43 49 50 70 72 74 75 84 966 71 81 94

7134 36 40 41 43 44 45 46 48 52 57 63 64 65 66 71 73 74 75 79 80 81 84 89 200 05 06 22 25 29 31 32 33 36 38 40 42 44 48 49 50 53 388 420 45 49.

పార్టు I (iii) జనరల్ ఎడ్యుకేషన్;

2014 15 16 18 20 21 24 25 27 28 29 31 35 36 38 39 43 45 51 53 55 56 58 60 63 64 65 67 70 77 79 80 155 67 77 83 90 91 92 97 200 03 10 12 14 15 16 17 21 26 366 67 69 70 90 92 94 96 99 409 13 14 16 17 18 19 21 22 23 24 26 28 30 31 34 39 42 44 46 47 49 50 51 53 55 56 57 58 59 65 66 67 68 70 72 73 74 75 77 78 81 83 87 91 92 95 98 98 99 504 05 13 751 55 57 58 59 60 62 65 66 76 90 91 98 800 04 16 18 25 26 28 29 33 37 38 39 954

3003 09 23 26 28 33 38 44 45 68 70 72 74 78 83 86 88 95 98 103 04 08 13 16 19 20 21 24 28 295 96 98 309 10 11 13 14 20 22 25 65 90 404 15 16 20 23 30 31 47 48 50 533 39 76 82 83 89 97 98 604 08 13 35 43 44 45 52 64 65 68 72 73 80 82 85 89 97 700 04 06 08 891 97 98 902 04 11 14 17 23 34 39 40 42 43 47

4011 13 15 46 50 51 54 55 57 58 59 60 64 66 70 71 72 74 78 82 87 89 90 91 96 97 99 101 03 04 05 07 09 13 19 22 24 36 37 39 41 44 47 48 53 60 65 74 75 78 85 93 96 200 02 03 309 30 68 70 71 88 89 91 93 98 99 401 02 09 14 18 19 28 28 36 41 42 43 44 46 55 60 61 70 77 78 85 634 38 41 46 55 67 69 71 72 74 78 81 84 86 91 92 702 03 04 07 10 13 19 21 23 813 42 43 51 61 70 82 84 85 92 96 98 902 11 21 23 27 34 36 48 51 58

5032 83 90 98 104 09 14 20 24 35 45 49 51 56 60 66 69 70 79 82

(మిగతా 5 వ పేజీలో)

వ్యాఖ్యలు-విమర్శలు

ఉత్తర బొంబాయి నియోజక వర్గం; శ్రీ మీనన్ అభ్యర్థిత్వం

ఉత్తర బొంబాయి లోక్‌సభ నియోజకవర్గం నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయడానికి శ్రీ కృష్ణమీనన్ దాదాపు నిర్ణయించుకున్నట్లు వార్త. ఒక హంసపాదు ఇంకా ఉన్నదనుకోండి. ఆఖరుసారిగా కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్‌తో మాట్లాడిన పిమ్మట తన నిర్ణయం ప్రకటించనున్నాడనేదే ఆ హంసపాదు.

కృష్ణమీనన్ అభ్యర్థిత్వానికి సహజంగానే జాతీయ ప్రాముఖ్యం ఉంది. అలీన విధానం, ప్రభుత్వరంగ విస్తరణవంటి కొన్ని నిర్దిష్ట విధానాలకు, కాంగ్రెసులోని ఏ ఇతర నాయకునికంటే కూడా ఖచ్చితంగా నిలబడుతున్న వ్యక్తి శ్రీ కృష్ణమీనన్. బొంబాయివంటి ప్రముఖ రాజకీయకేంద్రం నుండి అట్టివ్యక్తి కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఇండిపెండెంటుగా పోటీచేసి గెలవటం అంటే, సహజంగానే కొన్ని నిర్దిష్టసూత్రాల విజయంగా ప్రజలు భావిస్తారు,

ఏది ఏమైనా కాంగ్రెసు తరపున మీనన్‌కు బొంబాయి సీటు ఇచ్చేదిలేదని పాటిల్, తదితరులు అడ్డుపడ్డారు. అమెరికా గూఢచారిశాఖ ప్రత్యేకంగా నిఘావేసి ఓడించవలెనుకున్న అభ్యర్థులలో శ్రీ మీనన్ కూడా ఒకరనే విషయం మరచిపోరాదు.

ఉత్తర బొంబాయి నియోజకవర్గ ఓటర్ల అభీష్టాన్ననుసరించి, ఇక ఇండిపెండెంటుగా పోటీచేయటం ఒక్కటే మీనన్ కర్తవ్యం. సహజంగా ఆ చర్యద్వారా మీనన్ కాంగ్రెసు సంస్థ నుండి వైదొలగినట్లే అవుతుంది. అందుకు ఆయన సిద్ధపడాలి.

కామరాజ్, ఇందిరాగాంధీ లాంటి వారు మీనన్ అభ్యర్థిత్వానికి లోలోపల అనుకూలమే ననివార్తలువెలువడుతూనేఉన్నాయి. మీనన్‌కు ఉత్తర బొంబాయినియోజకవర్గం కేటాయించబడకపోవడం అన్యాయమేనని కామరాజ్ వ్యాఖ్యానంకూడా చేశారు. మరి కాంగ్రెసు అధ్యక్షునిగా తన అధికారాన్ని సకాలంలో వినియోగించి ఈ అన్యాయాన్ని ఎందుకు అరికట్టలేక పోయారు?

ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటనలు మరీ అసందర్భంగా ఉన్నాయి.

మీనన్ అభ్యర్థిత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం చర్చిస్తున్నప్పుడు ఆమె మధ్యలో ఏదో కార్యక్రమం ఉన్నదని వెళ్ళిపోయింది. చర్చను వాయిదా వేయాలని సూచించిందట కాని, అలా జరగలేదు. నిర్ణయం జరిగిపోయింది. ఇప్పుడేమో తన నేరమేమీ లేనట్లు, "నా అభిప్రాయం నేను చెప్పాను. ఇతరులు ఎందుకు మాట్లాడలేదు" అని బహిరంగ ప్రకటనలు చేస్తున్నది.

ప్రధానమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుని వంటివ్యక్తులు సైతం ఇట్టి వింతవైఖరినవలంబించవస్తి ఎందుకు వచ్చింది?

కాంగ్రెసు సంస్థలో పైనుండి క్రిందికి సర్వవ్యాపితంగా ప్రబలిన ముఠా తగాదాల మెలికలను ఎలా వినియోగించుకోవలెనా అనేదే వీరికి ప్రధాన లక్ష్యమైనందుననే శ్రీ మీనన్‌పట్ల మాటల్లోమాత్రం సానుభూతి చూపుతూ, ఆచరణలో సీటు హుళక్కి చేశారు.

ఇపుడు వీరు పలికే సానునయ వాక్యాలలో మరొక ఎత్తుకూడాఉంది. "[illegible]. కాంగ్రెసునుండి మాత్రం బైటికి వెళ్ళి ఇండిపెండెంటుగాపోటీచేయవద్దు"ని సహజంగానే వీరు మీనన్‌పై వత్తిడి తెస్తారు. సరిగ్గా ఇట్టి వత్తిడినే మీనన్ నిరాకరించగలిగి ఉండాలి.

బొంబాయిలో ఐదు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఒక దాంట్లో పాటిల్‌కు వ్యతిరేకంగా యస్. యస్. పి.కి చెందిన ఫెర్నాండెజ్ పోటీ చేస్తున్నారు. మరొక నియోజకవర్గంలో, కోటీశ్వరుడైన మహేంద్ర కాంగ్రెసు అభ్యర్థి. సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన ఆచార్య అత్రే అక్కడ పోటీ చేస్తున్నారు. మీనన్ కూడా ఇండిపెండెంటుగా పోటీచేస్తే అది మూడో స్థానం అవుతుంది. అప్పుడు బొంబాయిలో మిగిలిన రెండు స్థానాలలో కూడా కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర పక్షాల అభ్యర్థులు నిలబడే అవకాశముంది. ఆపరిణామం ఒక్క బొంబాయి నగరంపైననేకాక, మొత్తం దేశంలోని ఎన్నికల వాతావరణంపైననే గొప్ప ప్రభావం కలిగిస్తుందనడంలో సందేహంలేదు

కనుకనేమీనన్ ఇండిపెండెంటుగా పోటీ చేస్తేకమ్యూనిస్టుపార్టీ ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తుందని శ్రీ డాంగే ప్రకటించారు.

నిన్నటి వరకూ కాంగ్రెసు అగ్రనాయకులలో ఒకరైనా శ్రీ మీనన్ ఈ రోజు ఇండిపెండెంటుగాపోటీచేసేనంత మాత్రాన పెద్దగా ఒరిగేదేముందని సందేహించే వారుకొందరు లేకపోలేదు. "కాంగ్రెసు మూలసిద్ధాంతాలతో నాకేమీ విభేదంలేదు" అని ఇప్పటికీ మీనన్ అంటూనే ఉన్నారుగదా.

అవును, అంటూనే ఉన్నారు, రాగానేరు జరుగనున్న ఎన్నికలకొక ప్రాధాన్యమున్నది.

భారత ప్రభుత్వ విధానాన్ని పూర్తి మితవాదంవైపు మార్చేందుకై ఈఎన్నికలనొక సాధనంగా వాడుకోవాలని అమెరికన్ వర్గాలు యత్నిస్తున్నాయి. అందులో భాగంగానే సరిగా ఫిబ్రవరి నాటికి అమెరికా నుండి ఆహార ధాన్యాలేవీ భారతదేశానికి చేరని విధంగా జాన్సన్ ఏర్పాట్లుచేస్తున్నారు ఇదంతా భారతదేశంపై వత్తిడి తేవటమేనని, ప్రధాని ఇందిరాగాంధీసైతం పరోక్షంగా అంగీకరించక తప్పటం లేదు.

కాంగ్రెసు లోపల, బైటా ఉన్న అభివృద్ధి నిరోధక శక్తులు శ్రీ మీనన్‌లాంటి వ్యక్తులను సహించే స్థితిలోలేవు. కాంగ్రెసులో పెరుగుతున్న వైరుధ్యాల కిదొక చిహ్నం - అందులోనూ ఇది సూత్రబద్ధమైన వైరుధ్యం.

కాంగ్రెసు గుత్తాధికారాన్ని ఈ ఎన్నికల్లో బలహీన పరచటం, ప్రజాతంత్ర ఉద్యమ భవిష్యత్తుకు అత్యవసరం, కనుక అందుకుపయోగపడే ప్రతి చర్యను, ప్రజాతంత్ర ప్రతిపక్షాలు ఆహ్వానించాలి, అందుకు తోడ్పడాలి.

ఈనాటి తక్షణ కర్తవ్యాన్ని జయప్రదంగా నిర్వర్తిస్తే, రేపటికి కర్తవ్యం సుకరం అవుతుంది. ముందుమార్గం స్పష్టమౌతుంది. అంతేగాని, కాంగ్రెసుకు వ్యతిరేకపోరాటంలో ఈ వ్యక్తి చివరిదాకా నిలుస్తాడా అనే ఒక తాత్విక కొలబద్దను పెట్టి పరీక్ష చేయటం అంటే, ప్రత్యక్షంగా రూపొందుతున్న కాంగ్రెసు వ్యతిరేకప్రజాతంత్ర సంఘటనలో చీలికలు కల్పించటమే అవుతుంది.

టోగోలాండ్‌లో ఉపాధ్యక్షపదవి రద్దు

రాజ్యాంగం సవరణ

లోమ్ (టోగోలాండ్). డిసెంబరు 15

టోగోలాండ్‌లో ఉపాధ్యక్ష పదవిని రద్దుచేస్తూ జాతీయ శాసన సభ నిన్న రాజ్యాంగాన్ని సవరించింది.

టోగోలాండ్ మంత్రివర్గం మొన్న చేసిన ఈనిర్ణయంఆధారంగా శాసనసభలో మూడింట 2 వంతులమెజారిటీ అవసరం. ఉపాధ్యక్షపదవిని రద్దు చేయాలని కోరుతూ టోగో అధ్యక్షుడు నికోలాస్ గ్రునిట్ జీక్లా ప్రతిపాదించిన ఈ తీర్మానానికి మొత్తం 45 మంది డిప్యూటీలలో 41 మంది బలపరిచారు.

దీనికి ముందు అధ్యక్షుడు శాసన సభలో ప్రసంగిస్తూ ఉపాధ్యక్ష పదవి ఉండాలన్న ఉద్దేశ్యం అత్యంతవివాదకరమైనదనిఅన్నారు.

ఉపాధ్యక్ష పదవి పరాశ్రయ జీవితం లాంటిదని, ప్రభుత్వ స్థిరత్వానికి అది ప్రమాదకారి అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాధికారంలో ఏ సమస్యా పరిష్కారం కాదు

కొలనుపాకసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గజ్జెల మల్లారెడ్డి స్పష్టీకరణ

కాంగ్రెస్‌ని ఎదిరించడానికై ఇప్పటికైనా కలిసిరమ్మని మార్క్సిస్టు కమ్యూనిస్టులకు శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి విజ్ఞప్తి

భువనగిరి, డిసెంబరు 14

కాంగ్రెసు ప్రభుత్వమధికారంలో వుండగా ఏ ఒక్క సమస్యా పరిష్కారమయ్యే వీలు కనపడనందున వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షాలు ఏకమై దానికి స్థాన భ్రష్టత్వం కలిగించడానికి పూనుకొనవలసివుంటుందని ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు, శ్రీ గజ్జెల మల్లారెడ్డిగారు నల్లగొండజిల్లా కొలనుపాక సభలో స్పష్టీకరించారు.

నల్గొండజిల్లా భువనగిరి తాలూకా ఆలేరు ఫిర్కా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశము చిలుకూరి నర్సింహారెడ్డి అధ్యక్షతను కొలనుపాకలో ఇటీవల జరిగింది. 70 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలేరు ఫిర్కా రాజకీయ పరిస్థితులను చర్చించి రానున్న జనరల్ ఎన్నికలలో కలిసి పనిచేయటానికి కార్యక్రమం తీసుకున్నారు.

ఆ రాత్రి 7 గంటలకు 200 మంది కార్యకర్తలు ఎర్రజెండాలు తీసుకొని, భువనగిరి తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలనీ, కరువు పనుల కల్పించాలనీ, పునాస ఆబీసిస్తులను మాఫీ చేయాలనీ, ఆహార కొరతను తీర్చాలనీ కాంగ్రెసు ప్రభుత్వము గద్దె దిగాలనీ నినాదాలిస్తూ ఊరేగింపు జరిపారు.

ఆ తర్వాత శ్రీ జి.వీరభద్రయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో 2000 మంది పాల్గొన్నారు.

శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (మాజీ ఎం. ఎల్. ఎ.) గత 19 సంవత్సరాల్లో కాంగ్రెసు పరిపాలనలో ప్రజలు ఏవిధంగా కృంగి కృశించి పోవుచున్నారో వివరించారు. పేదవారు 10-5 రూపాయలు ప్రభుత్వానికి బాకీలుపడినా గొడ్డూగొట్టి వసూలు చేస్తూ యున్నారు. కాని టాటా-బిర్లాల వంటివారు కోట్లకొలది పన్నులు ఎగవేసినప్పటికి ఏలాంటి చర్య తీసుకోవటములేదన్నారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గతములో రైతులు కూలీలే ఆందోళన చేసేవారని, కాని ఈనాడు ఎన్. జి. ఓలు, టీచర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, చివరకు పోలీసులు కూడ సమ్మెలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిన దన్నారు. ఐనా ప్రభుత్వము చలించటములేదని, ప్రజలంతా సమైక్యమై రానున్న ఎన్నికల పోరాటములో, కాంగ్రెస్సుప్రభుత్వాన్ని ఓడించాలని విజ్ఞప్తి చేశారు.

దేశాన్ని దోచుకుంటున్న 70 కుటుంబాలు

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ గజ్జెల మల్లారెడ్డి యీ క్రింది విధంగా ఉపన్యసించారు:

"మనదేశ ప్రజలు 20 సం॥ల కాంగ్రెసు పరిపాలనలో ఏ మాత్రము బాగుపడలేదు. గతములో బ్రిటిషువారు రాజులు నవాబులు మనలను దోచుకునేవారు. కాని ఇప్పుడు 70 మంది గుత్త కుటుంబాలవారు ప్రజానీకాన్ని విపరీతంగా దోస్తున్నారు. కాంగ్రెసు అధికారములోకి రాక పూర్వము ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసింది. కాని అవి ఏవీ అది అమలు జరుగలేదు. తెలంగాణాభూములు చాల నిస్సారంగా ఉన్నవి. ఈ భూములలో పంటలు వేస్తే రైతుకు లాభదాయకమా? ఆలోచించి వేయుటకు అవసరమైన సౌకర్యాలను, ప్రభుత్వం కల్పిస్తే అధికోత్పత్తి జరిగేవి. భూములను ధాన్యాలమూలపడనే ఉంచి నీటి వసతులను కల్పించక విద్యుత్తును సరఫరా చేయక ఎరువుల సౌకర్యాలు ఏర్పరచక ఈ దుస్థితి ఏర్పడినది. హైద్రాబాదు చుట్టుపట్ల కొంతమంది వ్యాపారులు, గుత్త పెట్టుబడిదారులు తక్కువ ధరకు భూములుకొని, ద్రాక్షతోటలువేసి, అధిక లాభాలు సంపాదిస్తున్నారు. ఇలాంటి సౌకర్యాలు రైతులకు కల్పిస్తే వీరుకూడ ఇంతకన్న అధికముగా ఉత్పత్తిచేసి బాగుపడే వారు.

కాంగ్రెస్ ప్రభుత్వపు నకిలీ సోషలిజం

నకిలీ సోషలిజం పేరుతో ఈ ప్రభుత్వము చలామణీ అవుతున్నది. మన దేశములో సోవియట్ సాయంతో పరిశ్రమలు వెలుస్తున్నాయి, కాని పెట్టుబడిదారీ ప్రభుత్వమైన అమెరికా ప్రభుత్వము మన దేశానికి పుచ్చిపోయిన గోధుమలు, ఎర్రజొన్నలు మాత్రము సహాయముపేరుతో ఎన్నో షరతులు విధించి యిస్తున్నది. తీవ్ర కరువు సమయములో మన దేశము యొక్క తీవ్రమైన కరువు పరిస్థితులను అదనుగా చూసి బలవంతంగా లొంగదీసే ఉద్దేశముతో ఉన్నది. ఆ ధాన్యాలు కూడ [illegible] ఇలాంటి సమయములో [illegible] ఈ కాంగ్రెసు [illegible] [illegible]

పరిషత్, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ లక్షలు, కోట్లు ఖర్చుచేస్తారు.

సమాజవికాస పథకాలా? కాంగ్రెస్ పోషక పథకాలా?

ఎక్కడనుండి ఈ డబ్బంతా వస్తుంది? సమితుల్లో జిల్లాపరిషత్తుల్లో కోశ్యకేంద్రాలు, వర్తకసంఘము సేవాభూమి యితర సహకార సంఘాలపేరుతో వారి ఏజంట్లు డబ్బు సంపాదిస్తారు. ఆచరణలో ఏ సంఘమూ పనిచేయదు. అన్ని సంఘాలు కేవలం కాగితం మీదనే పని చేస్తాయి. అదే విధంగా బస్సురూట్లు పరిమిట్లు క్షేత్రలం పేర్లు వ్రాసినదొడ్డలు కలిగి ఉన్నవ్యాపార సంస్థలద్వారా లక్షల రూపాయలు సంపాదించి ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు. గ్రామాలలో పాలపొడి, ఆయిల్ మున్నగు వస్తువులు అమెరికా కెనడా దేశాల నుండి పంపకము చేయుటకు యిస్తే సమితి ప్రెసిడెంట్లు, సర్ పంచులు వాటిని బ్లాకులో విక్రయించి లక్షలు గడిస్తున్నారు. పెద్ద పెద్ద కోటీశ్వర్లు వారికి లక్షల రూపాయల ఎన్నికల నిధిని యిస్తారు.

ఎన్నికలనిధికి స్వల్పమొత్తం "రు. 45 లక్షలు"

ఈమధ్యనే ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకుని జన్మదినానికి కానుకగా కాన్పూరు బట్టల మిల్లు యజమానులు 45 లక్షల రూపాయలు సమర్పించారు. ఇంత డబ్బు వారు ఎందుకు సమర్పించినట్లు? రానున్న ఎన్నికలలో ఈ పెట్టుబడుదారుల ప్రతినిధులకు అధిక సంఖ్యలో కాంగ్రెసు టిక్కెట్లు సంపాదించటానికే ఈ విధంగా ఈ కాంగ్రెసు ఎన్నో అక్రమాలు అన్యాయాలు చేస్తూ గత 20 సం॥ నుండి గద్దెమీద కూర్చున్నది. ఈ ప్రభుత్వ మున్నంత సేపు ప్రజల కష్టాలు తీరవు. కాబట్టి రానున్న ఎన్నికలలో దీన్ని ఓడించుటకుగాను, ప్రతిపక్షాలు ఏకంకావాలని ప్రయత్నించు చున్నారు.

దురదృష్టకరమైన కమ్యూనిస్టుపార్టీల చీలిక

దురదృష్ట వశాత్తు మనపార్టీలో ఒకభాగం చీలిపోయి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని పెట్టుకున్నారు. వేలకొలది కార్యకర్తలు ప్రాణాలర్పించి నిర్మించిన ఈ పార్టీని చీల్చింది ఎవరు? చైనా ప్రోత్సాహముతో, మన దేశములో పార్టీని చీల్చారు. ఇపుడు ముందు మమ్ములను ఓడించాలని వారు కంకణము కట్టుకున్నారు. ఎవరి బలం ఎక్కడ ఎక్కువ ఉందో అక్కడ వారు పోటీ చేయాలని మేము సూచిస్తే వారు అది కాదని మొదట మిమ్ములను ఓడిస్తామని అంటున్నారు. దీని అర్థం ఏమిటి? పరోక్షంగా వారు కాంగ్రెసుకు సహాయపడుట కాదా? ఇప్పటికైన ఆ మిత్రులు గ్రహించి కాంగ్రెసును ఓడించుటకై కలసి రావలసినదిగా కోరుచున్నాను".

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ అరుట్ల లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ నైజాముకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చేసిన పోరాటాలను విజ్ఞప్తిచేశారు.

ఆయన యిలా అన్నారు:

"కొలనుపాక గ్రామము ఆ పోరాటములో అందరికన్నా ముందుంది. ఎన్నో త్యాగాలు చేసి నిర్మించుకున్న ఉద్యమాన్ని మార్క్సిస్టు పార్టీవారు చీల్చారు. ఈనాడు మన చీలికలతో పెత్తందార్లకు అవకాశము దొరికి భూములు [illegible] చేయుచున్నారు. ఇదే అదనుగాచూసి కాంగ్రెసు నాయకులు నల్లగొండజిల్లాలో గెలుస్తామని గంతు కంటున్నారు. కాని చరిత్రనిర్మించిన నల్గొండజిల్లాప్రజలు వారిఆటలు ఏమి సాగనివ్వరని నమ్ముతున్నాను. మొత్తం దేశములో, కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రజలు ముందుకు వస్తున్నారు. ఈ తరుణములో ప్రతిపక్షాలు సమైక్యంగా ఉంటే కాంగ్రెసును కొన్ని రాష్ట్రాలలైనా ఓడించవచ్చు. కాని మార్క్సిస్టువారు మేము కాంగ్రెసులో కలిసామని ఇక్కడ చెపుతున్నారు, అంతరాని [illegible] రష్యా. అమెరికాతో కలిసింది అని చైనావారు చెప్పుచున్నారు, కాని వాస్తవమేమిటి? ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము ఉద్యమాలు నడుపుచుండే సంగీతానికి [illegible] అపహాసం చేశారు. మరి [illegible] నడుపుచున్న ఉద్యమాలు [illegible] సమస్యలను గురించి [illegible] కలిసివచ్చే [illegible] లేదు. అందుకు [illegible] [illegible]

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. చెన్నారెడ్డి ఈ క్రింది తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టగా ఏక గ్రీవముగా ఆమోదించారు.

"గత సంవత్సరము, ఈ సంవత్సరము భువనగిరి తాలూకాలో వర్షాభావమువల్ల పంటలు పాడయిపోయినవి, పశుగ్రాసము లేక ఇతర జిల్లాలనుండి లక్షల రూపాయలు పశుగ్రాసముకొనితెచ్చి రైతులు కుంగిపోతున్నారు. గత జూన్ నెలలో భువనగిరి తాలూకాలో కనీసం నాలుగువేల పశువులు చనిపోయినవి. పంటలు వచ్చే ఈ తరుణములోకూడ, ఉపవాసాలు ఉంటున్నారు. చెరువులు కుంటలు, బావులలోనీరు లేదు. మాగాణీపంటలు 25% మాత్రమే పండుతాయి, పునాస పైరులు దెబ్బతిన్నవి. రెండవ పంటకు నీరు లేదు అదేమియ్యే అవకాశములేదు. మొత్తం మీద తాలూకా అంతట తీవ్ర క్షామపరిస్థితులు ఏర్పడి కూలీలకు ప్రజానీకానికి పనిపాటలు లేవు. కావున ప్రభుత్వము తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని ఈ బహిరంగసభ సభ తీర్మానించుచున్నది.

(1) భువనగిరి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి. (2) పునాస ఆబీసిస్తులు మాఫీ యివ్వాలి. (3) కరువు పనులు కల్పించాలి. (4) బావుల పూడికలు తీయుటకు లోతు చేయుటకు రైతులకు విరివిగా అప్పులివ్వాలి. (5) తక్కావి ప్యాంకు అప్పులు వాయిదా వేయాలి, (6) ప్రతి పంచాయతికి ఒక చౌక డిపో ఏర్పాటుచేసి ఆహారధాన్యాలు సరఫరా చేయాలి, (7) తాలూకాలోని ముఖ్య కేంద్రాలలో గంజికేంద్రాలు ఏర్పాటు చేసి అనాథలకు ఆహారమందించాలి?

ఆ తరువాత బొందుగుల దళంచే బుర్రకథ గొల్లసుద్దులు యితర ప్రదర్శనలు జరిగాయి.

మొవ్వలో క్షేత్రయ్య విద్యాలయారంభం

మొవ్వ, డిసెంబరు 13

కృష్ణాజిల్లా మొవ్వలో క్షేత్రయ్య కళాసమితి ఆధ్వర్యమున క్షేత్రయ్య పదాభినయ పాఠశాలను కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ జయకర్‌సి. జాన్సన్ 9వ తేదీన ప్రారంభోత్సవం గావించారు. సభకు స్థానిక ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్రాధిపతులు శ్రీ కె. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ రావూరి రామలింగేశ్వరశర్మ అతిథులకు, ఆహ్వానితులకు స్వాగతము చెప్పారు, ఆకాశవాణి నాటక కార్యక్రమ ప్రయోక్త, కేంద్ర నాటక అకాడమీ సభ్యులు శ్రీ బందా కనకలింగేశ్వరరావు, సభను ప్రారంభించుచూ క్షేత్రయ్య పుట్టుపూర్వోత్తరములను వివరించారు. వారి జన్మస్థానమైన మొవ్వ గ్రామములో వారిస్మృతి చిహ్నముగ ఒక పదాభినయ పాఠశాల స్థాపనావశ్యకత యెంతైన గలదన్నారు, అది యువకుల పూనిక ఫలితముగ ఫలప్రదమగుట ప్రశంసనీయమన్నారు.

తదుపరి కలెక్టరు విద్యాలయమునకు లాంఛన ప్రాయముగ ప్రారంభోత్సవము గావించారు. ఈపాఠశాల నిర్వహణకు రెండువందల యేబది రూపాయలు తమ ప్రత్యేక నిధులనుండి విరాళము ప్రకటించారు. తదుపరి విద్యార్థినులు క్షేత్రయ్య పదములను కర్ణపేయముగ గానముచేశారు.

సభలో మొవ్వ, శ్రీకాకుళం స్థానికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్వశ్రీ షష్టి లక్ష్మీనారాయణ, మొవ్వ వెంకట కృష్ణారావు, హిందీ పండితులు చెంచుచింతల నాంచారయ్య, తాతినేని వెంకటేశ్వర్లు, యలమంచిలి వెంకట సుబ్బారావులు క్షేత్రయ్య జీవిత విశేషములు, కళాసమితి స్థాపనోద్దేశ్యములను వివరించారు. కళాసమితి కార్యదర్శి శ్రీనాగేశ్వరరావు వందనసమర్పణగావించారు.

తదుపరి విద్యాలయ ప్రధానాచార్యులుగ నియమింపబడిన సుప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ వేదాంతం పార్వతీశ్వరశర్మ పరిచయము గావింపబడినారు.

రాత్రి భాగవతారిణీ కుమారి అట్లూరి ఉమాదేవిచే హరికథాకాలక్షేపము గావించింది.

అరబ్ దేశాలపై ఇజ్రాయల్ అమెరికా పాలకుల కుట్రకు ప్రపంచ శాంతి సమితి ఖండన

అధ్యక్షుడు బ్లూం, ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్రల సంయుక్త ప్రకటన

బ్రస్సెల్స్ డిసెంబరు 12

మధ్య ఆసియాలో సామ్రాజ్యవాదులు తమ చెప్పుచేతల్లోవున్న ఇజ్రాయిల్ జోర్డాన్ సౌదీ అరేబియాలోని అభివృద్ధి నిరోధకుల అసరాతో అరబ్ దేశాల స్వాతంత్ర్యాన్ని హరింపదానికి కుట్రలు పన్నుతున్నారనీ ఈ సందర్భంలో ఇజ్రాయిల్ నవంబరు 13 న జరిపిన దురాక్రమణ చర్యలను ప్రపంచ శాంతి సమితి ఖండిస్తూవున్నదని ప్రపంచ శాంతి సమితి అధ్యక్షుడు బ్లూమ్ ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్ చంద్ర నేడిక్కడ సంయుక్త ప్రకటన చేశారు.

శాంతి సమితి నాయకులు చేసిన ప్రకటనలో ఇలా వుంది.

జోర్డాన్‌లో పాలస్తీనా వారు నివసించే హెబ్రాన్ ప్రాంతంపై ఈ నెల 13న ఇజ్రాయల్ జరిపిన సాయుధ దాడిని భద్రతా సంఘం ఖండించింది. ఈ దాడి, ముందుగా సన్నాహాలు చేసుకొని ఇజ్రాయిల్ గత రెండు నెలలుగా సిరియా తదితర అరబ్ దేశాలపై తీసుకొన్న సైనిక చర్యల వెనువెంటనే జరిగింది.

యుద్ధానికై ఇజ్రాయిల్ నాయకులు కాలు దువ్వుతున్నారు. సిరియా ప్రభుత్వాన్ని కూలదోయడమే తమ లక్ష్యమని ఇజ్రాయిల్ సర్వ సేనాని బహిరంగంగా ప్రకటించారు. ఇప్పటి పరిస్థితి, 1956 లో ఈజిప్టుపై, ఇజ్రాయల్, ఫ్రాన్స్, బ్రిటన్ల దాడికి ముందున్న పరిస్థితివంటిదని అతను అన్నారు. సిరియా సరిహద్దుపై ఇజ్రాయిల్ సైన్యాలను మోహరిస్తూ వుంది, దానికి అమెరికా నుండి అపారమైన సైనికసహాయం అందుతూ వుంది. అరబ్ ప్రదేశాల ప్రజలను బెదరగొట్టడానికి అమెరికా తన ఆరవ నౌకాబలాన్ని అరబ్‌దేశాల దగ్గిరికి తరలించింది.

దీనంతటినీ బట్టి, ఇజ్రాయిల్ అమెరికా తోడ్పాటుతో పెద్ద ఎత్తున యుద్ధానికి సమాయత్తమవుతూ వుందని చెప్పవచ్చు.

జాతీయ విముక్తికి సామాజిక పురోభివృద్ధికీ అరబ్ ప్రజలు సాగిస్తున్న ఉద్యమాన్ని అరికట్టడానికి [illegible] పన్నిన కుట్రలో భాగమే పైన పేర్కొన్న ఘటనలు.

మహోన్నత ఇస్లామిక్ కూటమి పేరుతో సౌదీ అరేబియా, జోర్డాన్ దేశాల అభివృద్ధి నిరోధక నాయకులు అమెరికా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల తోడ్పాటుతో, స్వాతంత్ర్యప్రియులైన అరబ్‌దేశాలపై కుట్రపన్నడం ద్వారా సామ్రాజ్యవాద శిబిరంలో తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారు.

తమ దేశాన్ని సామ్రాజ్యవాదుల కబంధహస్తాలనుండి ముక్తి చేయడానికి జోర్డాన్ ప్రజలు సాగిస్తున్న ఉద్యమంపై వారు నిర్బంధ విధానం అవలంబిస్తూ వుండగా సిరియా అరబ్ రిపబ్లిక్‌పై కుట్రలు సాగుతూవున్నాయి.

ఇజ్రాయిల్ దాడి వెంటవెంటనే సౌదీ అరేబియా సైన్యాలు జోర్డాన్‌లో ప్రవేశించడం [illegible] ప్రజా ఉద్యమాన్ని అణచివేయడానికి జోర్డాన్ ప్రభుత్వ ప్రయత్నాలకి శక్తి చేకూరింది. అమెరికా కూడ జోర్డాన్‌కు అటు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి సిద్ధంగా వున్నదని [illegible] అమెరికా, ఇజ్రాయిల్, పాలకవర్గాల అభివృద్ధి నిరోధకమైన అరబ్ దేశాల ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో శాంతి స్వాతంత్ర్యోద్యమాలను అణచివేయడానికి చేతులు కలిపాయని స్పష్టమవుతూవుంది. ఇది మధ్య ఆసియాలోనేకాక ప్రపంచ శాంతికి కూడా ప్రమాదకరం.

ఈ ప్రాంతంలో సామ్రాజ్యవాదులకు నమ్మినబంటుగా మరొకసారి బయటపడ్డ ఇజ్రాయిల్ పాలకుల దురాక్రమణ చర్యలను ప్రపంచ శాంతి కమిటీ తీవ్రంగా ఖండిస్తూ వుంది.

శాంతికాముకులు ఈ సందర్భంలో అరబ్ ప్రజలతో తమ సంఘీభావాన్ని ప్రకటించవలసిందిగా శాంతి సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

తక్కువ లాభంపై చేనేతబట్ట విక్రయం కొరకు అనుమతి

సొసైటీల రిజిష్ట్రార్‌కు కోరుతూ రేపల్లె తాలూకా సొసైటీల యూనియన్ కార్యవర్గ అభ్యర్థన

కనగాల, డిసెంబరు 14

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల రిజిష్ట్రారు చేనేత సహకార సంఘములలో అమ్మే వస్త్రములపైరూ 1కి 11 పైసలు కలుపుకొని అమ్మవలసినదిగా సర్క్యులరు పంపినారు. ప్రస్తుతము ఆర్థిక మాంద్యము వలన గిరాకీలు ధరలకు అమ్మను పరువల కాని పరిస్థితులు వున్నందున, 11 పైసలు కలుపుకొని అమ్ముట అసాధ్యము. కావున నూలు మజూరీ మీద రూ. 1కి 5 పైసలు కలుపుకొని అమ్ముకొనుటకు సర్క్యులరును సవరించ వలసినదిగా సహకార సంఘాల రిజిష్ట్రారును కోరుతూ, పవరుమగ్గాలను నెలకొల్పాలన్న వాదనను ప్రభుత్వం విరమించుకోవలసినదిగా కోరుతూ రేపల్లెతాలూకా చేనేత సహకార సంఘముల యూనియన్ కార్యవర్గం తీర్మానించింది.

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా చేనేత సహకార సంఘముల యూనియన్ కార్యవర్గ సమావేశము భట్టిప్రోలు చేనేత సొసైటీ భవనములో 10వ తేదీన [illegible] మూర్తి అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశములో గత ఆరు మాసముల నుండి చేనేతపరిశ్రమ ఎదుర్కొనుచున్న ఆర్థిక పరిస్థితులు చేనేతవస్త్రముల [illegible] సహకార పారిశ్రామికులు [illegible] యూనియను కార్యదర్శి శ్రీ [illegible] మూర్తి వివరించుచూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు అనుసరించుచున్న [illegible] వైఖరిని తీవ్రముగా విమర్శించినారు.

తరువాత ఈ క్రింది తీర్మానములు ఆమోదించారు.

ప్రస్తుతము సంఘములలో వున్న వస్త్రములను ప్రభుత్వమువారు కొనుగోలుచేయుం చవలసినదిగాను 1965 డిసెంబరునుండి చేనేత సంఘములకు రావలసిన రిబేటును వెంటనే మంజూరుచేసి యిప్పించవలసినదిగానూ కోరారు.

అనేక రోగాల నివారిణి వెల్లుల్లిపాయ

మాస్కో, డిసెంబరు 13

చాలా కారణాలు. ముఖ్యంగా ఉల్లిపాయలు, వెల్లుల్లిపాయలు, రోగకారక సూక్ష్మ క్రిములను (మైక్రోబ్స్) నిర్మూలించగలశక్తి గలిగి వుంటాయి. నాటుకున్న వ్యాధి నివారకశక్తి చాలా మందులలో కూడా వుండదు. యీ సహజ ఔషధాన్ని ఉపయోగించుటకు ఒక కొత్త పద్ధతిని డా॥ ఎ. గెరాసిమోవ్, ఎమ్. ఎస్సి (వైద్యశాస్త్రం) ప్రతిపాదిస్తున్నారు.

ఉల్లి, వెల్లుల్లి పీచు పొరలను తీసి వాటితో 'ఇక ఇన్‌హేలర్'ను ఆయన తయారుచేశారు. గొంతు [illegible], రొంప, ఉబ్బసం, ఊపిరి తిత్తులలో వచ్చే [illegible] మొదలైన వ్యాధులతో బాధపడే రోగులు ఈ 'ఇన్‌హేలర్'ను [illegible] పీల్చుతూ వుండాలని వైద్యులు సిఫారసు చేస్తున్నారు.

కొల్లాపురం ప్రజలపై నేటికీ పోలీసుల కిరాతక చర్యలు

ప్రతిరాత్రి ఇళ్లపై దాడులు; గౌరవనీయులయిన పౌరులను బయటికీడ్చి హింసిస్తున్న దౌష్ట్యం

కొల్లాపురం, డిసెంబరు 13

కొల్లాపురంలో గత నవంబరు 19న జరిగిన దుస్సంఘటనలకు బాధ్యులైన స్థానిక పోలీసు అధికారులు, ప్రజలు తమల్ని వ్యతిరేకించారనే కక్షతో, ఈ నాటికీ వారిని యమయాతనలు పెడుతున్నారనీ, పట్టణంలో ఉద్రిక్తత లేకున్నప్పటికీ 144 సెక్షనను పొడిగింపజేసి పౌరహక్కులను కాలరాచుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే వనపర్తిసర్కిల్ ఇన్‌స్పెక్టరును బదిలీచేసి, నవంబరు 19 నకాల్పులకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, కొల్లాపురం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో ఇలా వుంది:

నవంబరు 19 నాటి దుస్సంఘటనల తరువాత కొల్లాపురంలో 144 సెక్షన్ జారీ చేయబడిన సంగతి అందరికీ తెలుసు.

శాంతియుత ప్రజలపై నిష్కారణంగా కాల్పులుజరిపిన పోలీసు అధికారుల రాక్షస చర్యలను కప్పిపుచ్చడానికై బాధ్యతాయుత స్థానంలోవున్న పలుకుబడి గలిగినవ్యక్తులు 19 వ తేదీ ఘటనలను వక్రీకరించి చిత్రించారు.

ఉన్నతాధికారుల అండదండలతో స్థానిక పోలీస్‌అధికార్లు, వనపర్తిసర్కిల్‌ఇన్‌స్పెక్టర్ నాయకత్వాన జిల్లా రిజర్వు పోలీసు దళమూ ఈ చిన్న పట్టణంలో నానా బీభత్సం చేస్తున్నారు.

ఏ నీతి నియమం లేని ఈ అధికారుల నిర్బంధ చర్యలవల్ల శాంతి ప్రియులైన ఈ పట్టణ ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం.

రాత్రిళ్లు పోలీసులు ఇళ్ళపై దాడిచేయడం నిత్యకృత్యమైంది అనేకమంది అమాయకులు ఏ పాపమెరుగని పౌరులు ఆత్మరక్షణకై ఊరు విడిచి పారిపోవలసి వచ్చింది.

గౌరవ పాత్రులైన అనేకమంది మర్యాదస్థులను పోలీసులు వారి ఇళ్ళనుండి బయటికి ఈడ్చి, హింసించి, అవమానాల పాలు చేస్తున్నారు.

పోలీసులు ప్రజలను భయపెట్టి నిర్బంధించి డబ్బుగుంజుతున్న సంఘటనలను గురించి ప్రజలు చెప్పుకొంటున్నారు.

ప్రజలచే నరరూప రాక్షసుడుగా పరిగణింపబడుతున్న సబ్‌ఇన్‌స్పెక్టరు, నోరెత్తిన వానిపనిపడతానని వీధుల్లో తిరుగుతున్నాడు.

పట్టణంలో ఉద్రిక్తత లేకపోయినా 144 సెక్షన్‌పొడిగింప బడింది. పట్టణంలో పోలీసు రాజ్యం నెలకొల్పబడింది.

గ్రామంలో మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి చిత్తశుద్ధితో కృషిచేయడానికి మాని, ప్రజల మనస్తత్వాన్ని సడలించి వారిపై నైతికంగా, రాజకీయంగా దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రభుత్వం అవలంబించిన ఈ నిరంకుశ వైఖరిని ఖండించటానికి ప్రతి పౌరునికీ హక్కుంది.

శాంతిభద్రతల పేరుతో కొంతమంది అమాయకులను బలిపశువులుగా చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేయడమే.

శాంతి భద్రతలు అసలు జరిపించే అధికారం ఇవ్వబడ్డ అధికారుల ప్రవర్తన పై వెంటనే విచారణ జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి సందర్భంలోను ప్రభుత్వం పోలీసు బలంపై ఆధారపడుతూ వుండటంకన్నా అప్రతిష్ఠాకరమైనది వేరొకటి లేదు. ఇందువల్ల పౌర హక్కులు హరించుకొని పోయాయి.

నవంబరు 19 న అకారణంగా కాల్పులు జరిపినందుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం తక్షణమే తగు చర్య తీసుకోవాలనీ, కొల్లాపురం ప్రజలపై కనీవినీ ఎరుగని దౌర్జన్యకాండ సాగిస్తూ వున్న వనపర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టరును ఇక్కడ నుండి బదిలీ చేయించాలనీ కోరుతున్నాను.

సోంపేట తాలూకా చేనేత సంఘం

సోంపేట, డిసెంబరు 12

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా చేనేత సంఘం డిసెంబరు 1 తేదీన జింకిభద్ర గ్రామమందు శ్రీ జీరుగ భీముడుగారి అధ్యక్షతను సమావేశమైంది.

సమావేశమునకు తాలూకా నలుమూలలందున్న సరియాపల్లి, బైరి సారంగపురం, పలాసపురం, బూరగాం మొదలగు గ్రామముల నుండి దాదాపు 50 మంది ప్రతినిధులు హాజరై నూతనకార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ జీరుగ భీముడు (సారంగపురం) ఉపాధ్యక్షులు: అల్లాడ దూదయ్య (సరియాపల్లి) కార్యదర్శి: గోడు మాధవరావు (జింకిభద్ర) సహాయ కార్యదర్శి: నిమ్మన లింగరాజు (బూరగం) కోశాధికారి గౌరగ అద్దెయ్య (పలాసపురం)

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు బత్తుల అప్పోడు (సరియాపల్లి), జీరుగ అప్పారావు, (బూరగాం), నల్ల చిన్నయ్య (పలాసపురం) నల్ల దండాశి (సారంగపురం), యర్ర జోగయ్య, బత్తుల దండాశి (జింకిభద్ర)

సమావేశం క్రింది తీర్మానాలను ఆమోదించింది:

ప్రభుత్వము ముఖ్య ఆహార పదార్థములు చేనేత కార్మికులకు చౌక దుకాణములద్వారా అందజేయాలి.

సహకార సంఘములలో పేరుకుపోయిన బట్టలను ప్రభుత్వము కొనుగోలు చేయాలి.

సహకార సంఘములకు ప్రభుత్వము సకాలములో అప్పులు మంజూరుచేసి రిబేటు మొత్తములను వెంటనే చెల్లించాలి.

చీరలు, ధోవతులు చేనేత పరిశ్రమకు కేటాయించాలి.

నూలు, రంగులు, రసాయన పదార్థములపై సుంకములను రద్దుగావించి చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలి.

తాలూకా చేనేతసంఘ కార్యక్రమములన్నింటినీ నడుపుటకు జింకిభద్ర గ్రామము ముఖ్యకేంద్రముగా నిశ్చయించారు.

తాలూకా చేనేత పారిశ్రామికుల బాధలను ప్రభుత్వదృష్టికి తీసుకొని వచ్చుటకు కొద్ది రోజులలో మహజరు పంపించుటకు నిశ్చయించడమైనది.

జింకిభద్ర చేనేత సంఘం

శ్రీకాకుళం జిల్లా, సోంపేట తాలూకా జింకిభద్ర గ్రామ చేనేత పారిశ్రామికసంఘం ఇటీవల శ్రీ జీరుగ దండాశిగారి అధ్యక్షతను సమావేశమైంది.

సమావేశమునకు గ్రామ చేనేత పారిశ్రామికులు దాదాపు 80 మంది హాజరై క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ యర్ర జోగయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ అలుసులకల పల్లయ్య, కార్యదర్శి: శ్రీ గోడు మాధవరావు, సహాయ కార్యదర్శి: శ్రీ జయితి బైరి, కోశాధికారి: శ్రీ బత్తుల బైరాగి సహాయ కోశాధికారి: శ్రీ యర్ర బైరాగి.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు బత్తుల సన్యాసి, యర్ర బసవరాజు, యర్ర చంద్రయ్య, బిల్ల పెద్దనారు, యర్ర వెంకటరావు.

శ్రీయుతులు యర్ర జోగయ్య, గోడు మాధవరావు, అలుసులకల పల్లయ్య, యర్ర చంద్రయ్య, [illegible] జంగమయ్య, జీరుగ [illegible] తాలూకా నలుమూలలందు పర్యటించి నూతన చేనేత సంఘము పునర్నిర్మాణమునకు పాటుపడేసంఘము సభ్యులు వారిని అభినందించారు.

పెద్దాపురం చేనేత పనివారి కూలి తగాదా పరిష్కారం

పెద్దాపురం, డిసెంబరు 14

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంలో చేనేత పారిశ్రామికులకు మాస్టరు వీవర్లకు [illegible] విషయంలో తగాదాను శ్రీ [illegible] అప్పారావు నాయకత్వమున పనివారు [illegible] పరిష్కరించుకున్నారు.

42 గజములు పాగ 18 16 మజూరీగా [illegible] వున్న మజూరీని 14 రూపాయలకు తగ్గిస్తామని మాష్టరు వీవర్లు పట్టుబట్టినారు.

అందుపై పనివారు తిరిగి సమావేశమై 15 రూపాయలకు తగ్గకుండా వుండే పద్ధతిలో మజూరీని నిర్ణయించాలని కోరారు. అందుపై [illegible] 15ల మజూరీ [illegible] పరిష్కరించుకోబడింది. [illegible] సొసైటీలో 42 గజముల పాగ 18 రు. 10 పై. ప్రస్తుతం మజూరీ యిస్తున్నారు. (వి.వి)

గన్నవరం ప్రాథమిక భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు

గన్నవరం, డిసెంబరు 13

కృష్ణాజిల్లా గన్నవరం ప్రాథమిక భూమి తనఖాబ్యాంకు మేనేజిమెంటు కమిటీకి క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరు మూడు సంవత్సరాలు అంటే 25-12-1969 వరకు పదవుల్లో వుంటారు.

కమిటీ సభ్యులువీరు: శ్రీయుతులు వెలివెల సీతారామయ్య, ముక్కముల వెంకట సుబ్బయ్య, తియ్యగూర లక్ష్మారెడ్డి, సుంకర సత్యనారాయణ, దేవినేని రామకోటయ్య, కాస్తిచౌదయ్య, కలకోటి గోపిరెడ్డి, గుడిపాటి చంద్రమౌళేశ్వరరావు, ముల్పూరు వీరరాఘవయ్య.

నిల్వలులేని విజయనగరం బియ్యం డిపోలు

విజయనగరం, డిసెంబరు 12

విజయనగరం, కార్మికులకు, పేద ప్రజలకు రాష్ట్రంపైన ప్రభుత్వం బియ్యం గోధుమలు యిస్తుండేవారు. మొదట వారానికి 7 కిలోలు యిస్తూ క్రమేపి ప్రస్తుతం వారానికి 2 కిలోల బియ్యం, 2 కిలోల గోధుమలు ఇస్తున్నారు, ఇకముందు ఇదికూడా వుండదని అనుకుంటున్నారు. మార్కెట్టులో మాత్రం కిలో 1.30 పైసల లెక్కన బ్లాకులో బియ్యం అమ్ముతున్నారు. ప్రభుత్వంవద్ద లేని బియ్యం మార్కెట్టులో లభిస్తుంది. దీని అంతరార్థం ఏమిటో అధికారులు గమనించక పోవడం దురదృష్టం. రాష్ట్రంపైన డిపోలలో బియ్యం ఇవ్వనందున జ్యూట ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు, నిరుపేద ప్రజలు అనేక యిబ్బందులకు గురి కావలసి వస్తుంది. అందువలన తక్షణం విజయనగరానికి బియ్యం సరఫరాచేసి ప్రజలను ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వంపైనవున్నది.

మొల్ల ఆరాధనోత్సవాలు

విజయనగరం, డిసెంబరు 12

విజయనగరం శ్రీ మొల్లన్నాయుడు మందిరం వద్ద 'మొల్లరామాయణ' రచయిత్రి శ్రీ ఆత్మకూరి మొల్లమాంబ ఆరాధనోత్సవాలు డిసెంబరు 18, 19, 20 తేదీలలో జరుగనున్నవి.

ఈ ఉత్సవములలో ప్రతి రోజూ ప్రారంభంలో పండితులచేత సాహిత్యప్రియులచేత ఉపన్యాసములు జరుగుతాయి. ఈ సభలకు శ్రీ అప్పసాని అప్పన్నదొర (యం. యల్. సి), భాట్టం శ్రీరామమూర్తి (ఎం.ఎల్. ఏ.) శ్రీ వసంతరావు వెంకటరావు (ప్రిన్సిపాల్) రోజుకు ఒకరు చొప్పున అధ్యక్షత వహించి సభలను నిర్వహిస్తారు. అనేకమంది పండితులు ప్రసంగాలు కూడా చేస్తారు. (వి. వి.)

ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రాష్ట్రప్రభుత్వం 15 రూపాయలు అలవెన్సు హెచ్చించింది.

ఏజెంట్లు కావలెను

పెద్ద కమీషన్‌మీద మా రిస్టు వాచీలు మొదలగు వాటికి ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను.

ఉచిత కేటలాగుకు వ్రాయండి.

SARITA & Co.,
108/C, Sitaram Poddar Marg,
Bombay-2,

కుష్టువుల డాక్టరుగారి రాక!

వైద్యశ్రీ గంధే రఘు[illegible]గుప్తాగారి పర్యటన

బొల్లి, మేహపుచ్చలు, మేహపొడలు, మేహ గ్రంథులు, పక్షవాయువు, బోదలు నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్, (చక్కెరవ్యాధి), సుఖవ్యాధులు, పరిణామ శూలలు (కడుపునొప్పులు), సన్నపాటివారు లావగుటకు, సమస్తమైన వ్యాధులకు సలహాలు, ఔషధములు ఇవ్వబడును, కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును. డాక్టరుగారితో సంప్రదించుటకు రు. 5/-లు

(పాత రోగులకు సలహా ఉచితము)

గమనిక :-ఔషధములు తీసుకొనగోరువారు డాక్టరుగారికి పూర్తిపైకము చెల్లించి తీసుకొనవచ్చును, ఔషధమునకుఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగాచెల్లించిన, మిగతాపైకమునకు ఔషధములు కంపెనీనుండి వి.పి.గా పంపబడును, ఇచ్చినమందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసుకోబడవు. తీసుకొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

డయాబెటిస్ (చక్కెరవ్యాధి) రోగులకు ముఖ్యగమనిక: ప్రస్తుతము డయాబెటిస్ మందు ఎందరికైనను నష్టయిచేయగలదని తెలుపుటకు సంతోషించుచున్నాము. పథ్యములేకుండా యీ మందు సేవింపవచ్చును. కోర్సు పూర్తిఅయిన పిదప యీ వ్యాధి మరలరాదు.

కడప: 18-12-66 ఆదివారం ఉ. 8 గం॥ నుండి సా॥ 2 గం॥ వరకు అప్పు అయ్యరుహోటల్‌రూ. నెం 39
తిరుపతి: 19-12-66 సోమవారం ఉ. 8.30 నుండి సా॥ 4 గం॥ వరకు డాక్టరు గోపీనాథుగారి యిల్లు, గంగూర్త మండపంవీధి.
ఒంగోలు: 20-12-66 మంగళవారం పగలు 2 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు, కొచ్చిన్ కేఫ్.
చీరాల: 21-12-66 బుధవారం ఉ 9 గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు, ఉడిపిలాడ్జి.
విజయవాడ: 22-12-66 గురువారం ఉ. 9 గం॥ నుండి శుక్రవారం పగలు 12 గం॥ వరకు మోడరన్ కేఫ్, గవర్నరుపేట. ఫోను: 2533.
రాజమండ్రి: 24-12-66 శనివారం ఉ. 9 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు బిర్లాలాడ్జి, జంపాపంజావీధి.
కాకినాడ: 25-12-66 ఆదివారం పగలు 12 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు ఉడిపి లాడ్జింగు - తిలక్‌వీధి
ఖమ్మంమెట్టు: 27-12-66 మంగళవారం ఉ. 8 గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు [illegible] కేఫ్: [illegible] ఫోను 166
వరంగల్: 28-12-66 బుధవారం ఉ॥ 9 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు హోటల్ [illegible], మెయిన్‌రోడ్డు.
హైద్రాబాద్: 30-12-66 శుక్రవారం ఉ. 8 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు శంకర్ విలాస్ హోటలు అఫ్జల్‌గంజ్.
కర్నూలు: 31-12-66 శనివారం ఉ 9 గం॥ నుండి సా॥ 5 గం॥ వరకు రఘువరా లాడ్జింగ్ రూము నెం. 300
బళ్లారి: 1-1-67 ఆదివారం పగలు 2 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు [illegible] హోటలు. [illegible], రూము 286
అనంతపురం: 2-1-67 సోమవారం పగలు 2 గం॥ నుండి మంగళవారం పగలు 12 గం॥ వరకు [illegible]
హిందూపురం: 4-1-67 బుధవారం ఉ. [illegible] గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు [illegible]

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్స్: '[illegible]' LEPSIN
[illegible]పురం (P. O.)
[illegible]జిల్లా (A. P.)

ఇట్లు,
మేనేజరు
ఆయుర్వేదజ్యోతి ఫార్మసీ,

రేడియో

శనివారం డిసెంబరు 17
శక 1888 ★ మార్గశిర 26

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం 6-00 వందేమాతరం - శుభోదయం ప్రచారవిశేషాలు, 6-10 భక్తిరంజని 6-40 ఆం. వా., 6-45 వార్తావళి, 6-50 బజారు ధరలు, 6-55 విరామసంగీతం 7-00 తె. వా. 7-15 సంగీత శిక్షణ - సినియస్లోకు 7-30 పాటలపల్లె, 8-00 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 వాద్య బృందం, 9-00 ప్రచార సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికులకు 1-00 తరుణ భారతి, 1-30 ఆం. వా. 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 ప్రచార సమాప్తి

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలితసంగీతం-వ్యవసాయం 6-00 ఆం. శెయిదిశ్, 6-05 వాద్య బృందం, 6-15 ప్రాం. వా. 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 యువవాణి(?) 7-00 తె. వా. 7-15 హై. పలె 7-30 హై. రిలే, 7-45 [illegible] సంగీతం, 8-00 కల్పన, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 లలితసంగీతం, 9-00 ఆం. వా. 9-15 వార్తలు, 9-20 ఏరాము సంగీతం, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11-00 ఆం. వా. 11-05 జన గణ మన - సమాప్తి

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం 6-00 వందేమాతరం, మంగళ ధ్వని కార్యక్రమ వివరం. 6-10 భక్తిరంజని 6-40 ఆం. వా. 6-45 భక్తి యుక్తావళి, 6-50 వాద్యగోష్ఠి 7-00 తె. వా. 7-15 వి. రిలే, 7-30 గానసభ, 7-45 యువమ్ సంగీత్, 8-00 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 వి. వర 9-00 ప్రచార సమాప్తి

11-45 మాధ్యమిక పాఠశాలలకు- ఉ. వా. 12-05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-00 తరుణ భారతి, 1-30 ఆం. వా. 1-40 చిత్ర లహరి, 1-50 తె. వా. 2-00 వాతావరణ సూచన 2-10 ఉ. వా. 2-20 పహలే ఏజాన్, 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు, 3-30 బాలానందం, 4-00 ప్రచార సమాప్తి

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు 5-35 వి. రిలే 6-00 ఆం. వా. 6-05 ప్రాం. వా. ఉర్దూ, హైదరాబాద్ - కథనలు(?) 6-15 ప్రాం. వా. 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె. వా. 7-15 దీక్ష, 7-30 రాష్ట్రాభివృద్ధి కార్యక్రమం, 7-45 వి. రిలే, 8-00 హిందీ ప్రవచనం, 8-10 ఎరిదయ(?) ఖ్యాతం 8-20 ప్రత్యేక ఎరిదయం - ఉ. వా. 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 ప్రాంతీయ(?) 9-00 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 ఆం. వా. 11-05 హిం. వా. 11-10 వాతావరణ సూచన జన గణమన - ప్రచార సమాప్తి

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-40వరకు శనివార మాత్రము

(నా॥ 5-30 నుండి రాత్రి 11-10 వరకు)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ (3355 కిలో సై.)

[హైదరాబాద్ కన్యాక్రమ]

ఉదయం 6-00 హై. ఏ. వరె 7-45 ప్రచార [illegible]

62.50 మీ (4800 కిలోసై.)

8-00 హై. ఏ. వరె. 1-00 సమాప్తి

42.02 మీ (7140 కిలోసై.)

[హైదరాబాద్ [illegible]]

11-45 [illegible] 12-00 సమాప్తి

మధ్యాహ్నం 12-30 హై. ఏ. వరె. 2-10 చిత్రసీమ, 2-30 [illegible], 3-30 హై. ఏ. వరె 4-00 ప్రచార సమాప్తి

62.50 మీ (4800 కిలోసై.)

సాయంత్రం 6-30 హై. ఏ. వరె 7-00 తె. వా. 7-15 హై. ఏ. వరె. 8-20 [illegible] సంగీతం, 8-30 హై. ఏ. వరె, 9-15 వార్తలు 9-20 ఏరాము సంగీతం 9-30 హై. ఏ. వరె. 11-10 వాతావరణ [illegible] - జన గణ మన - ప్రచార సమాప్తి

మద్రాసు - (బి)

211.3 మీ (1420 కిలో సై.)

ఉదయం 6-00 వందేమాతరం మంగళగానం, 6-40 ఆం. వా. 6-45 [illegible] 7-00 తె. వా. 7-15 [illegible], 7-30 ఎస్. ఐశ్వర్యం(?), ఎస్. శంకర్ 8-00 ఆం. వా. 8-15 ప్రచార సమాప్తి.

211.3 మీ (1420 కిలో సై.)

మధ్యాహ్నం 11-30 ప్రాంతీయ [illegible] 1-00 [illegible] 1-30 ఆం. వా. 1-40 [illegible] 1-50 తె. వా. 2-00 ప్రచార సమాప్తి

(5-30 నుండి 10-40 వరకు 60.98 మీ పై కూడా)

సాయంత్రం 5-30 [illegible] 6-15 ఆం. వా. 6-00 [illegible] 6-20 స్థానిక ప్రకటనలు - [illegible] 6-45 [illegible] 7-00 తె. వా. 7-15 [illegible] 7-30 [illegible] 8-00 [illegible] 8-15 [illegible] 8-30 [illegible] 9-00 ఆం. వా. 9-15 [illegible] 9-20 విరామసంగీతం. 9-30 [illegible] 11-00 ఆం. వా. 11-05 [illegible] - జన గణ మన - ప్రచార సమాప్తి

భువనగిరి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

శిస్తు మాఫీతోపాటు గంజికేంద్రాలుకూడా అవసరమని

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చెన్నా రెడ్డి అభ్యర్థన

భువనగిరి, డిసెంబరు 14

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకాలో క్షామపరిస్థితు లేర్పడి యున్న కారణంగా తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటిస్తూ శిస్తు మాఫీతోపాటు గంజి కేంద్రాల ఏర్పాటుకూడా అవసరమని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. చెన్నారెడ్డి ఒక ప్రకటన చేశారు

అందులో ఇలా ఉంది

"నల్లగొండ జిల్లా భువనగిరి తాలూకాలో గత సంవత్సరం వరాభావంవల్ల సరియైన పంటలు పండలేదు. ఈ సంవత్సరం నాటు వరాలు సరిగా పడనందున వెయ్యి ఎకరాలకు సీ [illegible] మాగాణిసేద్యం 25% మాత్రమే అయింది. వున్నచెల్లు చెర్వులు తిన్నవి ఎక్కువ భాగం నీరు లేదు. ఈ సంవత్సరం అసలంగా వర్షాభావంవల్ల [illegible] ఆ [illegible] మూరాలందు ఎక్కువ భాగం లేక ఇతరజిల్లాలనుండి లక్షల రూపాయల గడ్డిని రైతులు తెచ్చాయి మేతలేక పశువులు [illegible] నిపోయాయి. తాలూకాలో మాగాణి సేద్యం ప్రధానంగా బావుల ద్వారా జరుగుతుంది. బావుల్లో నీరు లభించక లభించినా ఆయిల్ ఇంజన్లకు కిరోసిను దొరకక ఎలక్ట్రిసిటీ సరఫరాలేక వాటుపడిన మెట్ట పండిపోయాయి. పంటలులేని కారణంగా వ్యవసాయ కార్మికులు గ్రామాలలో పనిదొరకక ఇతర ప్రాంతాలకు వలసపోవు చున్నారు. కొన్ని గ్రామాలందు మాయావు లూ నీరు దొరకటంలేదు. అధిక ధరలకు పనిసంపాదనలేక బావుల క్రింద అధికభాగం మొక్కజొన్న వేయుచున్నారు.

ఉపవాసాలు చేస్తున్న వ్యవసాయ కార్మికులు

పంటలు పచ్చే ఈ తరుణములో కూడ గ్రామాలలో ఆహార ధాన్యాలు దొరకక వ్యవసాయ కార్మికులు ఉపవాసములుంటున్నారు. దాదాపు మాసము రోజులనుండి రాజపేట బురకపల్లి బొమ్మలరామారం, పోనగిరి వెరెమ్యూ పిరాలలో సీతాఫలం కాయలు తిని జీవించారు. ఇప్పుడు అవీ అయిపోయాయి. వారికి చేయుటకు పనులులేవు తినుటకు తిండిలేక నానా ఇక్కట్లు పడుచున్నారు. తాలూకాలో దాదాపు 70 రైతులు షాపులు ప్రభుత్వంపేర్పాటుచేసి ఎర్రజొన్నలు మొక్క బియ్యం విక్రయించుచున్నది. ఈ ధాన్యం కొనుటకు కార్మికుల చేతిలో డబ్బులేక ఉపవాసములు చేయుచున్నారు. రానున్న రోజులు ఎలా గడుస్తాయో అని ప్రజలు తీవ్ర భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు. రైతులు పరపతి లేక కొది పాటి వ్యవసాయం పనులు చేసుకోవడానికి లేని దీనస్థితి ఏర్పడినది.

పరిషత్తు సమితుల తీర్మానాలు

పరిస్థితుల తీవ్రతను చూచి పంచాయతీ సమితులు జిల్లా పరిషత్ వారు, జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లా ఆహార సలహా కమిటీ కూడా ముఖ్యమంత్రిని కలసి పరిస్థితి వివరించింది. అయినా ప్రభుత్వానికి దీనియందు కదలిక లేదు. అప్పుడే సహకార సంఘాలు అప్పుల వసూళ్లకు గ్రామాలలో దండోరాలు వేయుచున్నారు. పశువుల ఆది స్థలం వసూళ్ళను పూనుకోబోవుచున్నట్లు తెలియుచున్నది. గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం చాల అధ్వాన్నంగా ఉన్నది. పోయిన సంవత్సరం శిస్తు సగం మాఫీచేసి రబ్బీసిస్తు వసూలు చేయునందా వాయిదా వేశారు. మరి ఈ సంవత్సరం ఇంత వరకు ప్రభుత్వ ఎలాంటి ప్రకటనా చేయకపోవడం తెలియుటలేదు. రైతులు సహకార సంఘాల అప్పులు కాని, శిస్తులు కాని చెల్లించే స్థితిలో లేరు. కావున తక్షణమే ఈ క్రిందివర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను

1 భువనగిరి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణమే కరువు పనులు కల్పించాలి

2 పూర్తి శిస్తు మాఫీ చేయాలి.

3 సహకార సంఘాల అప్పుల వసూళ్లు వాయిదా వేయాలి

4 ప్రతి పంచాయతీకి ఒక చౌక డిపో ఏర్పాటుచేసి ఆహార ధాన్యాలు సరఫరా చేయాలి

5 కొన్ని ముఖ్య గ్రామాలలో గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి పనిలేని వారికి వృద్ధులకు, వికలాంగులకు గంజి పోయించాలి.

6 ఆబావి పనుల్కు వాయిదా వేయాలి,

బెల్లంపల్లి రెల్వే ఉద్యోగుల ఇబ్బందులు

జనరల్ మేనేజరుకు యూనియన్ విజ్ఞప్తి

బెల్లంపల్లి, డిసెంబరు 13

దక్షిణమధ్య రైల్వేజనరల్‌మేనేజరు ఇటీవల బెల్లంపల్లి వచ్చినసందర్భంలో రెల్వే మ్రాన్ యూనియన్ బెల్లంపల్లి శాఖ కార్యదర్శి (ఎ.ఐ.ఆర్.) యన్. యస్. సుందర్ జనరల్ మేనేజరుకు రైల్వేసిబ్బంది ఇబ్బందులపై విజ్ఞప్తి పత్రం సమర్పించారు

ముఖ్యంగా రైల్వేఉద్యోగుల గృహవసతి బెల్లంపల్లివద్ద పాదచారులు రైల్వేలైనుదాటుటకు ఓవర్‌బ్రిడ్జి నిర్మించవలసిన అవసరం బెల్లంపల్లిలో ఒక రైల్వే సిబ్బంది కాంటీన్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత మొదలగు సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు

బెల్లంపల్లి రైల్వే కాలనీలోని వినియోగ సహకార సంఘం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గూర్చి వారు ఇందులో వివరించారు.

కృత్రిమ మూత్ర పిండాలద్వారా రోగనివారణ

జెకోస్లొవేకియాలో వైద్యవిజ్ఞాన పురోగతి

ప్రాగ్, డిసెంబరు 13

జెకోస్లొవేకియాలోని చార్లెస్ విశ్వవిద్యాలయ వైద్యశాఖకు చెందిన ఆస్పత్రిలో కృత్రిమ మూత్రపిండాల ద్వారా రోగుల ప్రాణాలను కాపాడుచున్నారు. సోషలిస్టు దేశాలలో యిలాంటి సాధనాన్ని వినియోగించడం మొట్టమొదటిసారిగా జెకోస్లొవేకియాలోనే జరిగింది

అంతకుముందు 1951 వరకూ పోలెండ్, హంగరీ బల్గేరియా రుమేనియా ఆల్బేనియాదేశాలనుండిరోగులు జెకోస్లొవేకియాకు చికిత్సకై వచ్చేవారు. గడచిన పదేళ్లలో పైనచెప్పిన ఆస్పత్రిలో 662 మంది రోగులు ఈ చికిత్సను పొందారు

మానవ శరీరంలో నశించిన, లేదా బాగా చెడిపోయిన భాగానికి బదులు యింకొకదానిని అతికించే శస్త్రవైద్యులు కలకాలంగా కలలు కంటూవచ్చారు. మూత్రపిండాలు విషయములో ఇతర దాతువులు చెడిపోయినటయితే దానికి మూత్ర [illegible] నాశనమవుతుంది. అటువంటి వ్యాధికి 1950 సంవత్సరం వరకూ చికిత్స అంటూలేదు. నేడు జెకోస్లొవేకియాలో ఆధునిక వైద్య విజ్ఞానం అటువంటి రోగులను కాపాడడానికి మార్గం కనిపెట్టింది

శ్రీ సీతంరాజు వెంకటేశ్వరరావుకు సన్మానం

విజయవాడ, డిసెంబరు 12

విజయవాడ ప్రజాకళా సమితి ఆధ్వర్యాన ప్రఖ్యాత నాటక నవలా రచయిత శ్రీ సీతంరాజు వెంకటేశ్వరరావుకు నిన్న రాత్రి విజయవాడ రామమోహన లైబ్రరీ హాలులో రంగస్థల నటుడు శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు అధ్యక్షతన ఘన సన్మానం జరిగినది

ఈ సన్మానంలో శ్రీ బి వి రంగారావు ప్రజాకళా సమితి పక్షాన శ్రీ సీతంరాజుకు సన్మానపత్రం సమర్పించారు. కొంత ప్రగతి కలిగిన కవులు సమర్పించ కారణంగా [illegible] సాహిత్యరంగంలో, ఆయన చేస్తున్న సేవలు కొనియాడారు

పట్టణంలోని వివిధ నాటక సమాజాల తరఫున వచ్చిన ప్రతినిధులు సమర్పించిన ప్రముఖుల సందేశాలను చదివారు

శ్రీ యల్లావాటి సుబ్బారావు, కృష్ణాజిల్లా సంపాదకులు శ్రీ వారికేషన్, ర్యాలిటీ పద్మిణీ (ప్రొడ్యూసర్) శ్రీ కమ్మగంతుల మురళీకృష్ణ, కళా సంఘాలు, శ్రీ ఇంటూరి నారాయణరావు ప్రముఖ సినీనటులు శ్రీ బి.ఎల్. మూర్తి, శ్రీ శరత్ చంద్ర [illegible] ఫిలిమ్ జర్నలిస్టుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ [illegible] మొదలగువారు తమ ప్రసంగాలలో శ్రీ సీతంరాజు చేస్తున్న కళాసేవను ప్రశంసించారు. శ్రీ సీతంరాజు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు

అనంతరం ప్రజా కళా సమితి సభ్యులచే [illegible] నాటకం ప్రదర్శించబడింది

శ్రీ సుబ్బరామప్పకు సన్మానం

రాయదుర్గం, డిసెంబరు 13

అనంతపురం జిల్లా రాయదుర్గంలో జరిగిన [illegible] సభలో ప్రముఖ [illegible] తెలుగు భాషా శాస్త్రజ్ఞులైన ప్రొఫెసర్ కె. సుబ్బరామప్పగారికి సన్మానం జరిగింది [illegible] తెలుగు కన్నడ భాషలలో [illegible] కరణం [illegible] అధ్యక్షత వహించారు

[illegible] తెలుగు కన్నడ భాషా [illegible] చేసిన సేవలను ప్రశంసిస్తూ వారికి [illegible] సన్మాన పత్రాన్ని సమర్పించి సత్కరించారు

[illegible] సుబ్బరామప్పగారు తెలుగు కన్నడ భాషా సాహిత్యాల సన్నిహిత సంబంధాన్ని గూర్చి ఉపన్యసించినారు.

సోవియట్ భూమి చందాల చేర్పింపు ఉద్యమం ప్రారంభం

శ్రీ సుంకర సత్యనారాయణ విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 14

ఆంధ్రదేశంలో సోవియట్ భూమికి చందాదారులను చేర్పించే ఉద్యమం ప్రారంభమైంది. తమ చందాలను తిరిగి రెన్యూయల్ చేయించుకోగోరే చందాదార్లు తమకు ఇది వరకు వస్తున్న సోవియట్‌భూమి పత్రికపై వుండే అడ్రసు కాగితాన్ని ఒకదానిని తమవద్ద అట్టే పెట్టుకొనివుండి ఇచ్చిన ఎడల సంవత్సరాల చందాకు ఒక రూపాయి తగ్గుతుంది అంటే చందాదారులు మూడేళ్లకు రెండు రూపాయలు మాత్రమే చందా చెల్లించవచ్చు

ఈసంవత్సరంగా శ్రీ సుంకర సత్యనారాయణ ఒక ప్రకటనచేస్తూ తాను త్వరలోనే చందాదారులను కలుసుకోనగలనని, పాత చందాదార్లు ఒక్కొక్క అడ్రసు కాగితాన్ని అట్టిపెట్టి ఉంచవలసినదని విజ్ఞప్తిచేస్తున్నారు

విజయవాడలో 'దంతవేదాంతం'

విజయవాడ, డిసెంబరు 14

ఈ నెల 7 వ తేదీన ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘ సర్వసభ్య సమావేశం జరిగిన సందర్భంగా విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సంఘ స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్బువారు శ్రీ భమిడిపాటి రచించిన 'దంత వేదాంతం' నాటికను ప్రదర్శించారు. దీనికి శ్రీ కారెపు అప్పలస్వామి దర్శకత్వం వహించారు. సర్వశ్రీ ఆర్ సీతాపతి కె. సాంబిరెడ్డి డి. సి. శేఖరరావు కె మల్లేశ్వరరావు, బి. బాలాజీరావు, పి రాయలు, శ్రీమతి సీతాలత పాల్గొన్నారు. పేకప్ శ్రీ నక్కా అప్పారావు భావన కళాసమితివారు గాన కచేరీని నిర్వహించారు.

నెల్లూరుజిల్లాలోని మెట్టతాలూకాలకు శిస్తు రెమిషన్ ఆవశ్యకత

కనిగిరి, డిసెంబరు 12

ఉత్తర నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి తాలూకాల్లో అతివృష్టి వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఒక్క పొదిలి తాలూకాలోనే ఎక్కువ చెర్వులు తెగిపోయాయని, ఆ తాలూకాలను వెనుకబడ్డ తాలూకాలుగా పరిగణించి, యీ సంవత్సరం కూడా శిస్తు రెమిషన్ ప్రకటించి, క్షామ నివారణ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు జరపాలని, లేనిచో ప్రజల పరిస్థితులు విషమించగలవని హెచ్చరిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె గురుస్వామిరెడ్డి, జిల్లా యువజన సంఘ నాయకులు శ్రీ జి వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటన చేశారు

అందులో యిలా వుంది

ఉత్తర నెల్లూరుజిల్లా గత సంవత్సరం అనావృష్టికి లోనై పంటలు పూర్తిగా దెబ్బతిన్న సంగతి అందరికి తెలిసిన విషయమే. యీ సంవత్సరం మొదట్లో పడిన వరాలవల్ల కొంత ఆశాజనకంగా ఉండగా అక్టోబరు నవంబరు నెలల్లో పడ్డ భారీ వర్షాలవల్ల అన్ని రకాల మెట్టపైర్లు పూర్తిగా దెబ్బతిన్నవి. పొదిలి తాలూకాలో చిన్న, పెద్దచెరువులు ఆయా వరదకుగండ్లుపడితెగిపోయినవి. కనిగిరి తాలూకాలోని పాలేరు పూర్తిగా తెగిపోయినది. భారీ వర్షాలు దాదాపు పదిహేను రోజులకు పైగా కురిసినందున వరయినస మొందే పండిన కొర్ర, అరిక పైర్లు నేలవాలాయి 0-2-0 పంట కూడా పండలేదు. జొన్న పైరు పూర్తిగా నల్లబడి పంట సరిగా పండలేదు. అలాగే సరిగి వరాలవల దెబ్బతిన్నది. ఆముదాలు పురుగు పట్టి పూర్తిగా దెబ్బతిన్నది. రాగి పైరు పేకొలువులు కలలు దాటింది. ఎక్కడైనా వరానికి ముందుగానే రాగిపైరు పర్రాలవల్ల పూర్తిగా దెబ్బతిన్నది. మంచా వేసికొనుటకు తోటలు బావులు అయినందున రాగి పైరు వేయుటకు వీలు లేక యున్నది. అథవా ఎక్కడైనా రాగిపైరు వేసిన నారులలో వేయుటం వలన పంట పండే ఆశలేక ప్రజలు గండరగోళంలోయున్నారు. అనేక గ్రామాల్లో పాట బావులు మొత్తము పడిపోయినవి.

గత సంవత్సరం అనావృష్టివల్ల పంటలు దెబ్బతిన్నందునను, యీ సంవత్సరం అతివృష్టివల్ల మెట్ట పైర్లు దెబ్బతిన్నందువలన మధ్య తరగతి రైతులు చాల ఆందోళన పడుతున్నారు. వ్యవసాయ కార్మికులు నాట్లు పనులులేక దీనపరిస్థితిలో విలవిల లాడుచున్నారు, బజార్లో ధరలు మిన్నంటి నల్లబజారు పప్పులు కొనబోతే కొరివి అమ్మబోతే అడవిగా ఉంది

అనేక గ్రామాల్లో 100 కి నాదాపు 60 యిండ్లు పడిపోయిన గోడలు పడిపోవటం పూరిండ్లు కూలటం జరిగింది. పొదిలి టవున్లో వరదవల్ల కొన్ని పూరిండ్లు దెబ్బతిన్నాయి

కావున ప్రభుత్వంవారు వెంటనే కదిలి క్రింది చర్యలు చేపట్టాలని కోరుచున్నాము

1. ఉత్తర నెల్లూరుజిల్లాను వెనుకబడ్డ ప్రాంతంగా పరిగణించి శిస్తులు పోయిన గత సంవత్సరంవలె వాయిదా వేయాలి

2 పంటలు దెబ్బతిన్న రైతాంగానికి అప్పులు మంజూరు చేయాలి

3 భారీ వర్షాలవల్ల కూలిపోయిన వారిండ్లకు ఒక్కొక్కదానికి యీ 50.00 పంతులు గోడలు కూలిపోయిన యిండ్లకు ఒక్కొక్కదానికి యీ 5.00 ఉచితంగా ఇవ్వాలి

4 వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించి వారికి జీవనోపాధి కల్పించాలి. తదాదిగా వరాలవల్ల గండ్లుపడిన చెర్వులన్నిటిని బాగుచేయుటకు మొదలుపెట్టాలి

5 భారీ వరాలుపడితే పై తాలూకాలకు రాకపోకలు వుండవు. అందువల్ల మూసి నదిపై పాలేరు పీర్ల వాగులకు బ్రిడ్జిని కట్టి రాకపోకలు సౌకర్యం కలిగించాలి. కనిగిరి తాలూకాకు నవంబరు 2వ తేదీనుండి 15 వ తేదీవరకు బస్సులు లేకపోయినవి. రాకపోకల విషయమై "మూసి నది" మీద బ్రిడ్జి వెయ్యవలెనని కె. సుబ్బయ్య రెడ్డిగారు గత శాసన సభలో మంత్రులు ఆలగా మంత్రి శ్రీ చెన్నారెడ్డి సభా వ్యాసం చెప్పడా బ్రిడ్జికి ఎస్టిమేట్లు తయారైనాయని బ్రిడ్జికి 1 లక్ష రూపాయలు మంజూరు చేయుట జరిగిందని తెల్పియున్నారు కావున పై నదులపై బ్రిడ్జిని సత్వరమే నిర్మించాలి

6 రైతులకు అప్పులు మంజూరు చేయాలి

7 కనిగిరి పొదిలి దర్శి కందుకూరు ఉదయగిరి తాలూకాల్లో ఒకటిలేక రెండు పంచాయతీలకు ఒక చౌకడిపోను నెలకొల్పి నాణ్యమైన సక్రమమైన దరకు అమ్మించాలి

8 బంజర్లు పేదలకు పంపుటకు గతంలో ఎంపిక చేసిన బంజర్లకు పట్టాలు యివ్వాలి,

గోకినేపల్లిలో సారస్వత సభ

గోకినేపల్లి, డిసెంబరు 13

ఖమ్మంజిల్లా గోకినేపల్లి బ్రహ్మణార్య సాధక పాఠశాల విద్యార్థి సంఘ సారస్వత శాఖ సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీ బి రంగాచారి అధ్యక్షతన జరిగింది

సారస్వతం గురించి ఖమ్మం జిల్లా రచయితల సంఘ ఉపాధ్యక్షులు స్థానికులైన శ్రీరాజెర్ల వెంకట రామారావు ప్రసంగించారు. విద్యార్థులు పూర్వ సాహిత్యంతోపాటు అధునాతన సాహిత్యాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనంచేసి తమ భావాలు వ్యక్తపరచుకొనే ప్రయత్నం చేయాలన్నారు. ప్రగతిలో, రచయితలు చేసే రచనలు నిరర్థకమన్నారు. తమ స్వీయ రచనాయూపాలు అనుభవాలు వివరిస్తూ కావ్యగానం చేశారు

పాఠశాల విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ కె. ప్రకాశరావు అతిథులకు స్వాగతం చెబుతూ పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం చికాగో విశ్వవిద్యాలయంలో ఎం. ఎస్. సి చదువుచున్న శ్రీ చావా మధుసూదనరావు ఏకకాలం అభ్యర్థించారు.

పాఠశాల తెలుగు పండితులు శ్రీ జి ప్రసాద్‌శర్మ తమ విద్యార్థి ఇతర దేశములలో ఉన్నత డిగ్రీలు పొందగోరి నిర్ణయించడం తమకు సంతోషం కాగా ఎంతో గర్వకారణమన్నారు. చి మధుసూదనరావుకు మున్ను విదయ సంపన్నత క్రమశిక్షణ, అధ్యయనశీలం గమనించి, విద్యార్థులు తమ్ము తామే దిద్దుకొని రాణించాలన్నారు. పూర్వవిద్యార్థులు శ్రీ చావా వెంకట కోటయ్య శ్రీ రావులపాటి సీతారామారావులు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ మధుసూదనరావు అమెరికా - భారత దేశాల విద్యా విధానంలోని అంతరం విపులంగా తులనాత్మకంగా వివరిస్తూ మాట్లాడారు

అధ్యక్షులు రంగాచార్య స్వీయకవిత వినిపించారు. విద్యార్థి కన్వీనరు శ్రీ చావా భాస్కరరావు వందన సమర్పణతో సభ ముగిసింది. అతిథులకు విద్యార్థులు అల్పాహార విందు చేశారు

ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల సభ

విజయవాడ, డిసెంబరు 13

కృష్ణాజిల్లా గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల సంఘ కార్యవర్గసమావేశం మొన్న సంఘ అధ్యక్షులైన శ్రీ వెంగళరావు సత్యనారాయణ అధ్యక్షతను విజయవాడ డివిజనల్ పంచాయతీ ఆఫీసులో సమావేశమైంది. ఆంధ్రప్రదేశ్ స్టేటు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసర్ల మహాసభను గుంటూరులో జరుపుటకు అంగీకరించుచూ ఏకగ్రీవముగా సభలో తీర్మానించబడినది. ఆ సమావేశానికి ప్రతినిధులనుకూడా ఎన్నుకొన్నారు

నాల్గవ ప్రణాళికకు సోవియట్ సహాయం వివరాలు

మాస్కో, డిసెంబరు 12

